నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
సోమవారం 25-12-2023 పేజీలు6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



## క్రిస్మస్‌కు నగరం ముస్తాబు



2 లో

## వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచాలి

-రాష్ట్ర వినియోగదారుల కమిషన్ మెంబర్ సీహెచ్. వి. సూర్య భాస్కరం.



వివరాలు 2 లోపేజీల్లో

## అంగన్వాడీ సమ్మె 13వరోజు ఒంటి కాలిమీద వినూత్న నిరసన



వివరాలు 2 లోపేజీల్లో

### రాష్ట్రీయ వయో శ్రీ పథకాన్ని
## జనవరిలో ప్రారంభిస్తాం

అప్పుడే వృద్ధులందరికీ ఉపకరణాలు పంపిణీ

రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నర్సింహారావు



**విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్ :** రాష్ట్రీయ వయో శ్రీ పథకాన్ని జనవరిలో ప్రారంభించి అప్పుడే వృద్ధులందరికీ ఉపకరణాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపడతామని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నర్సింహారావు అన్నారు. దివ్యాంగుల ఉపకరణాల పంపిణీ దరఖాస్తుల స్వీకరణ ముగింపు కార్యక్రమము బీజేపీ నగర కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జీవీఎల్ మాట్లాడుతూ ప్రధాని సందేశానుసారము అడిప్ స్కీము ద్వారా ఇప్పటివరకు 13 గుర్తింపు శిబిరాలు మిగతా 2లో

### 'గ్రేటర్' గాజువాక జోన్‌లో..
## అవినీతి 'సింహా'ం!

-కాసుల కోసమే వేట

-అక్రమ భవన నిర్మాణాలే టార్గెట్

-సీఎస్సార్ పనుల పేరిట నిధులను సొంత ఖాతాలో జమ చేయించుకున్న జోనల్ 'బాస్'!



(సూర్య బ్యూరో-విశాఖపట్నం)

అక్రమ నిర్మాణాలు కనిపిస్తే తన ప్రతాపాన్ని చూపించేస్తారట. అదీ కూడా ప్రభుత్వం నిబంధనలను పరిగణనలోకి తీసుకొని కాదట. అవినీతి సొమ్ములు కోసం పాకులాడుతుంటారటాయన. జీవీఎంసీ గాజువాక జోన్‌లో అవినీతి 'సింహా'ంగా పేరొందిన ఆయన చేష్టలను ప్రశ్నించేవారే లేరట. అవినీతి సొమ్ములతో పాటు ఉద్యోగులపై వేధింపులు కొనసాగించడం ఆ 'సింహా'నికి పరిపాటిగానే మారిపోయిందట. ఇటీవల ఓ ఉద్యోగి మిగతా 2లో

### 'దక్షిణం'లో అసంతృప్తివాదులపై
# అధిష్టానం సీరియస్!

-రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

-ప్రతి ఒక్కరూ శ్రమించాలి

-పార్టీ ఆదేశాలను ధిక్కరిస్తే కఠిన నిర్ణయాలు తప్పవు

-స్పష్టంచేసిన వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి

(సూర్య బ్యూరో-విశాఖపట్నం)

విశాఖ దక్షిణంలోని అసంతృప్తివాదులపై వైఎస్సార్‌సీపీ అధిష్టానం సీరియస్ అయినట్టు తెలుస్తోంది. సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలను ధిక్కరిస్తూ.. వర్గపోరు సాగిస్తున్న నేతలకు హితబోధే కాదు.. జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలను పాటించాల్సిందే అన్న సందేశాన్ని వైసీపీ(విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల) ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి స్పష్టంచేసినట్టు తెలుస్తోంది. విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ లక్ష్యంగా.. ఆయన వ్యతిరేక వర్గీయులు తిరుగుబాటు చేశారు. తిరుగుబాటు వర్గీయులు అనే కంటే.. కొందరు ప్రలోభాలకు గురిచేస్తూ.. వారిచేత తిరుగుబాటుకు వ్యూహరచన చేశారనే వాదన బలంగా వుంది. అదే అంశం వైసీపీ అధిష్టానం దృష్టికి వెళ్లినట్టు తెలుస్తోంది. అయితే... కొందరు నేతల తిరుగుబాటు అంశంపై అధిష్టానం సీరియస్‌గానే తీసుకున్నట్టు తెలుస్తోంది. దీనిలో భాగంగానే ఆదివారం వర్గపోరు సాగించే వర్గంగా ముద్రపడిన అసంతృప్తివాదులతో పాటు పార్టీకి నిర్ణయానికి కట్టుబడిన కొందరు నేతలతో వైవీ సుబ్బారెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కార్పొరేటర్లతో పాటు ఇద్దరు వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు. ఇందులో అసంతృప్తి



కార్పొరేటర్లు కూడా వున్నారు. కాగా.. సమావేశంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు వ్యతిరేకంగా ఓ కార్పొరేటర్ తన వాణిని వినిపించగా... వైవీ సుబ్బారెడ్డి సుతిమెత్తగానే సమాధానమిచ్చినట్టు తెలిసింది. మరో కార్పొరేటర్ ఏదో చెప్పబోగా... రానున్న ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యం. దీనికి అనుగుణంగా పార్టీ అధిష్టానం నిర్ణయాలు తీసుకుంటుంది.. ఆ నిర్ణయాలకు అనుగుణంగానే ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని స్పష్టంచేసినట్టు విశ్వసనీయ సమాచారం. పార్టీ అదేశాలను ధిక్కరిస్తూ.. పార్టీ పరువును బజారును పడేసే విధంగా వ్యవహరిస్తే.. ఎటువంటి వారిపైనా అయినా సరే కఠిన నిర్ణయాలను తీసుకోవాల్సి వుంటోందని వైవీ సుబ్బారెడ్డి హెచ్చరించినట్టు తెలుస్తోంది. పార్టీ నిర్ణయాన్ని ఏ ఒక్కరూ విస్మరించ వద్దని... అభ్యర్థి ఎవరైనా సరే.. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని వైవీ స్పష్టంచేసినట్టు తెలుస్తోంది. వైవీ చేసిన మిగతా 2లో

## గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా సీఎం జగన్ కృషి

రూ.2 కోట్లతో సమ్మెద,

నేరెళ్ల పూడి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

గిరిజన గ్రామాల్లో పర్యటించిన

డిప్యూటీ సీఎం బూడి

- మంత్రి బూడికి అపూర్వ స్వాగతం గిరి 'జనం'



**దేవరాపల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్ :** గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. చింతలపూడి గిరిజన పంచాయతీ శివారు సమ్మెద గ్రామం నుండి బోడుగరువు మీదుగా మిగతా 2లో

### ఔత్సాహికులైన యువతీ యువకులను ప్రోత్సహించేందుకు
# 'ఆడుదాం ఆంధ్ర'



-పురుషుల డిగ్రీ కళాశాల మైదానం నుండి ఏడు రోడ్ల కూడలి వరకు భారీ ర్యాలీ

-ర్యాలీని ప్రారంభించిన జాయింట్ కలెక్టర్, నరసన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు

**శ్రీకాకుళం, డిసెంబరు 24, మేజర్‌న్యూస్:** ఔత్సాహికులైన యువతీ యువకులను ప్రోత్సహించేందుకు 'ఆడుదాం ఆంధ్ర ' కార్యక్రమం అని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ అన్నారు. ఆదివారం ఉదయం ఆడదాం ఆంధ్రా కార్యక్రమాన్ని వినూత్న రీతిలో విభిన్నంగా శ్రీకాకుళం జిల్లాలో ప్రచారం. పురుషుల డిగ్రీ కళాశాల మైదానం నుండి ఏడు రోడ్ల కూడలి వరకు భారీ ర్యాలీనీ జండా ఊపి ప్రారభించిన జాయింట్ కలెక్టర్ ఎం నవీన్. నరసన్నపేట నియోజకవర్గం శాసన సభ్యులు ధర్మాన కృష్ణ దాస్.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున వినూత్న రీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మంచి ఆరోగ్యం శరీర దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణ ప్రాంతాల్లోనూ ఈ క్రీడల ద్వారా పేద ప్రజల్లో ఉన్న క్రీడా స్ఫూర్తిని రగిలించి ఉత్తమ క్రీడాకారులను తయారు చేయడం లక్ష్యంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. జిల్లాలో 1,07, 000 రిజిస్ట్రేషన్ జరుగాయని మరిన్ని రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశం ఉందని, మొత్తం ఐదు క్రీడా పోటీలలో ఈనెల 26 నుండి 47 రోజులపాటు సచివాలయాల పరిధిలో, మండల పరిధిలో, నియోజకవర్గ పరిధిలో, జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో మిగతా 2లో

# వైకాపా పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

శ్రేణులు, కార్యకర్తల సహకారమే తెదేపాకు అండ దండ.. కిమిడి కళా వెంకట్రావు

అందరికీ అందుబాటులో పార్టీ కార్యాలయం.. ఇంచార్జ్ బోనెల విజయ్ చంద్ర

**పార్వతీపురం,డిసెంబర్24,మేజర్‌న్యూస్:**పట్టణంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గస్థాయి పార్టీ నూతన కార్యాలయం కార్యకర్తలు నాయకులు శ్రేణులు వెంటరాగా ఘనంగా ఆదివారం నాడు ప్రారంభించారు. రాష్ట్ర పార్టీ మాజీ అధ్యక్షులు, టిడిపి పోలిటీ బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకట్రావు చేతుల మీదుగా పార్వతిపురం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బోనెల విజయచంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు శ్రేణులు హాజరు కాగా మన్యం జిల్లా పరిధిలోని నాలుగు నియోజకవర్గాల ఇన్చార్జిలు అరకు పార్లమెంట్ ఇన్చార్జి బొబ్బిలి నియోజకవర్గ బాధ్యులు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిమిడి కళా వెంకట్రావు మాట్లాడుతూ వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు మిగతా 2లో



## ప్రతి ఇంటా సంతోషం నిండాలి

- జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం బ్యూరో, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఈ క్రిస్మస్... ప్రజలందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని, ప్రతి ఇంటా ఆనందపు కాంతులు వెదజల్లాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరికీ ఒక ప్రకటనలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సాటి మానవుల పట్ల ప్రేమ, దయ, కరుణ, క్షమాగుణం చూపడం అనే ఏసు క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి అనుసరనీయమని పేర్కొన్నారు. ఈ లోకానికి మార్గదర్శి అయిన యేసు ప్రభువు జన్మించిన ఈ క్రిస్మస్ పర్వదినం, అందరిలో నూతన ఉత్సాహాన్ని నింపాలని, ఆయురారోగ్యాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. శాంతి, సౌఖ్యాలు వర్ధిల్లాలని, ప్రజలంతా సోదర భావంతో మెలగాలని కలెక్టర్ కోరారు.

## విశాఖలో సహజ నీటి గెడ్డల పరిరక్షణకు కృషి అవసరం

గ్రేటర్ విశాఖపట్నం సిటిజన్స్ ఫోరం సదస్సు తీర్మానం

**విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్ :**విశాఖలో సహజసిద్ధమైన నీటి గెడ్డల పరిరక్షణకు ప్రభుత్వం, పౌర సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం వుందని గ్రేటర్ విశాఖపట్నం సిటిజన్స్ ఫోరం (జివిసిఎఫ్) ప్రతినిధులు పేర్కొన్నారు. ఆదివారం విశాఖ పౌర గ్రంధాలయంలో 'విశాఖపట్నంలో నీటి గెడ్డలు-సమస్యలు, పరిష్కార మార్గాలు' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రముఖ ఆర్కిటెక్ట్ షబ్నం పటేల్ విశాఖలో సహజ నీటి ప్రవాహ వ్యవస్థల సుస్థిర యాజమాన్యం అనే అంశంపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. విశాఖలో సహజమైన నీటి కాలువలు (గెడ్డలు) సముద్రంలో కలుస్తాయని, ఈ ప్రక్రియ వర్షాల సమయంలో నగర ప్రకృతి దృశ్యాన్ని పొడిగా ఉంచడంలో సహాయపడుతుందని చెప్పారు. పెరుగుతున్న జనాభా సాంద్రత, పట్టణీకరణ కారణంగా తుఫాను నీటి కాలువలు సాధారణ వ్యర్థ కాలువలుగా మారాయన్నారు. చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ కుమార్, మాజీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ బాలమోహన్ దాస్ , ప్రతినిధులు, లెఫ్టినెంట్ కల్నల్ ఎకె సుబ్బారావు



(అధ్యక్షుడు), సోహన్ హటంగడి (వైస్ ప్రెసిడెంట్), కెప్టెన్ ఎన్. విశ్వనాథన్ (కార్యదర్శి), ఎన్.వి. సుబ్రహ్మణ్యం, కె. కామరాజు, కెప్టెన్ కెఎస్ఎన్ నాయుడు, ఎ. రమేష్, ఎస్. కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. విశాఖ నగరంలోని ఘన, ప్లాస్టిక్ మిగతా 2లో

### 'వ్యవసాయ వాణిజ్యం,
# ఉపాధి లక్ష్యం

పల్సస్ సీఈఓ గేదెల శ్రీనుబాబు



2 లో

జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఉత్తరాంధ్ర రైతులతో చర్చ

ఉత్తరాంధ్ర సాగు విస్తీర్ణాన్ని 12 లక్షల నుండి 30 లక్షల ఎకరాలకు పెంచవచ్చు

## మిద్దె తోట - పచ్చదనానికి ప్రతీక, ఆరోగ్యకరం, ఆర్థిక లాభం

జీవీఎంసీ కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ



6 లో



## గాదిరాజు ప్యాలెస్ లో టాయిలెట్ శానిటేషన్ ఎక్స్ పో

**విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:**జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు ప్రజారోగ్యం, పారిశుధ్యం మెరుగుదల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించిన క్లీన్ టాయిలెట్ క్యాంపెయిన్‌లో భాగంగా జివిఎంసి, %జ=జుణూ×% వైజాగ్‌తో కలిసి 23, 24 మరియు 25 తేదీల్లో "టాయిలెట్ మరియు శానిటేషన్ ఎక్స్ పో" ని నగరంలో గల గాదిరాజు ప్యాలస్ లో నిర్వహిస్తోంది.ఆదివారం జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి.ఎస్.రావు, జివిఎంసి చీఫ్ ఇంజనీర్ రవికృష్ణంరాజు ఎక్స్ పోను సందర్శించారు.ఈ ఎక్స్ పో లో ఆవిష్కరణలు, పబ్లిక్ టాయిలెట్ డిజైన్‌లు మరియు ప్రజారోగ్యం, భద్రత మరియు పరిశుభ్రతను ప్రోత్సహించే ఉత్పత్తులను ప్రదర్శించారు. ముంబై, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్ మరియు విజయనగరం నుండి డిజైనర్లు మరియు ఆవిష్కర్తలు ఎక్స్ పోలో తమ పనితనాన్ని ప్రదర్శించారు. ముంబైలోని మ్యాడ్(ఇ), హెచ్ఎల్ఎల్ లైఫ్‌కేర్, వాట్సాన్, రోసారి, నేచర్సాని, అర్బన్ లూ ఫౌండేషన్ మరియు ఆయుష ప్యాడ్స్ వంటి విజయవంతమైన ఇన్నోవేటర్‌లు ఎక్స్ పోలో పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌ను నగర నాయకులు, డెవలపర్‌లు, కన్సల్టెంట్‌లు మరియు ప్రజారోగ్యం మరియు పారిశు



ధ్య రంగ ఔత్సాహికులు ఎంతో అభినందిస్తున్నారని అదనపు కమీషనర్, చీఫ్ ఇంజనీర్ తెలిపారు. ఈ ఎక్స్ పోలో జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ ఎకో-వైజాగ్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను తన ఇంటరాక్షన్ సెషన్ లో అందజేయనున్నారు. ఎకో-వైజాగ్ యొక్క 5 ముఖ్య అమిగతా 2లో

# వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచాలి

విశాఖపట్నం, డిశంబరు 24: వినియోగదారుల హక్కుల గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని రాష్ట్ర వినియోగదారుల కమిషన్ మెంబర్ సీహెచ్. వి. సూర్య భాస్కరం తెలిపారు. ఆదివారం సాయంత్రం జిల్లా ఆహార సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం ఆర్.కె.బీచ్ కాళీమాత గుడి వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వినియోగదారుల కమిషన్ మెంబర్ సీహెచ్. వి. సూర్య భాస్కరం , జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్ జి.తనుజా రెడ్డి, జి.వెంకటేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల కమిషన్ మెంబర్ సీహెచ్. వి. సూర్య భాస్కరం మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు. వినియోగదారుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం వినియోగదారుల కమీషన్ ను జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఏర్పాటు చేసిందని ఆమె తెలిపారు. తయారీ సంస్థలపై పిర్యాదులకు సంబంధిత శాఖల వివరాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విక్రయ సంస్థలు, తయారీ, సేవా సంస్థల మోసాలను కమీషన్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం పొందవచ్చని ఆమె సూచించారు. మోసాలకు పాల్పడే వారిపై శిక్ష ఉంటుందని, వినియోగదారులకు తగిన నష్టపరిహారం అందుతుందని ఆయన చెప్పారు. 2019 వినియోగదారుల చట్టంలో ఇ కామర్స్ లావాదేవీలను చట్టం పరిధిలోకి తీసుకువచ్చారని చెప్పారు. వినియోగదారుల కమిషన్కు సంబంధించిన కేసులను త్వరితగతిన పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్ జి.తనుజా రెడ్డి మాట్లాడుతూ మనం కొనుగోలు చేసిన వస్తువు సరిగా లేకపోయినా , నాణ్యత లోపించిన వినియోగదారుల కమిషన్ నందు ఫిర్యాదు చేయవచ్చునని అందుకుగాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆమె తెలిపారు. బిల్డర్లు ఇండ్లు సరిగా నిర్మించకపోయినా, సమయానికి అందించలేకపోయినా కూడా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. వినియోగదారుల హక్కులకు సంబంధించిన కేసులను మూడు నెలలలో వ్యవధిలో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీలు కారణంగా కేసులు త్వరితగతిన పరిష్కారం జరుగుటలేదన్నారు. కేసులు సత్వర పరిష్కారానికి మధ్యవర్తిత్వం కూడా ఉపయోగించుకోవచ్చునని, లేదా లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకొనవచ్చునని తెలిపార జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్ జి.వెంకటేశ్వరి వస్తులోపం, సేవాలోపం జరిగినప్పుడు నష్టపరిహారం పొందేహక్కు ప్రతి వినియోగదారునికి కలదన్నారు. మనిషి పుట్టిన దగ్గరనుండి చనిపోయేవరకు ప్రతి పనిలోను సేవలు పొందుతున్నాడని, వినియోగదారులలో పశ్నించే తత్వం రానాలన్నారు. దేశ అభివృద్ధిలో వినియోగదారుడే కీలకమని తెలిపారు. కేసులు త్వరగా పరిష్కరించుటకు ప్రభుత్వ శాఖల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.కార్యక్రమంలో ముందుగా తూనికలు కొలతలు శాఖ, జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖ, , జిల్లా డ్రగ్ కంట్రోల్, బి.ఐ.ఎస్., ఐ.ఒ.సి., సివిల్ సప్లయి శాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్ సందర్శించారు. ఐ.ఒ.సి సంస్థ వారి శాఖాపరంగా అందిస్తున్న సేవలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు.కార్యక్రమం అనంతరం వినియోగదారుల హక్కులపై నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయి అధికారి సూర్యప్రకాశ్ రావు, తూనికలు కొలతలు శాఖ, జిల్లా ఫుడ్ సేఫ్టీ, జిల్లా డ్రగ్ కంట్రోల్, బి.ఐ.ఎస్ అధికారులు పాల్గొన్నారు. సివిల్ సప్లయి అధికారులు, వినియోగదారుల సంఘ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు

## అంగన్వాడీ సమ్మె 13వరోజు ఒంటి కాలిమీద వినూత్న నిరసన

**విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్న్యూస్:**రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ చేస్తున్న నిరవధిక సమ్మె 13వ రోజుకు చేరుకుంది.జీవీఎంసీ వద్ద జరుగుతున్న ధర్నా ఒంటి కాలిమీద నిలిచి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ శిబిరంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆర్ కే యస్ వి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలను పరిష్కరించకుండా బలవంతంగా తాళాలు బద్ధలు కొట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. మంత్రులు మాట్లాడుతూ "జీతాలు పెంచం" అని ప్రకటిస్తున్నారు.ప్రజల సమస్యలు పరిష్కరించ లేని మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉండే ప్రజసంగాలన్నీ సంపూర్ణ మద్దతుని మనకు ప్రకటించారు. అంగనవాడీలు ఎంతో ఐక్యంగా,పట్టుదలగా 13రోజులనుండి పోరాడుతున్నారని విజయం సాధించే విధుల్లోకి వెలతామన్నరు. అధికారులు ఉద్యోగాలు తొలగిస్తామని బెదిరిస్తున్నరని అంగన్వాడీ లు తలచు కుంటే ఈ ప్రభుత్వాన్ని తొలగిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా శిభిరానికి సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్టియు ,ఐద్వా, పిఓడబ్ల్యు,వీరమహిళ, విద్యార్థి యువజన లాయర్స్ తదితర సంఘాలు మద్దతు తెలియజేసారు.యూనియన్ అధ్యక్షులు.తులసి, ఇందిరా,ఈశ్వరమ్మ, రత్నం,వెంకటలక్ష్మి, శోభారాణి,నాగేశ్వరి,ఉమ,శ్రీదేవి శ్యామల రాజేశ్వరి తదితరులు తోపాటు అంగన్వాడి టీచర్స్,ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రీయ వయో శ్రీ పథకాన్ని ...

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించామని, రెండు వేలకు పైగా లబ్ధిదారులను గుర్తించామని, జనవరి నెల లోపల ఉపకరణాలు అందజేస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్రీయ వయో శ్రీ పథకంలో 60 సంవత్సరాలకు పైబడిన వృద్ధులకు కావలసిన ఊత కర్రలు, కళ్ళజోళ్ళు, వీల్ చైర్లు , పళ్ళు ఊడిపోయిన వారికి కొత్తవి బిగించడం వంటివి చేపడతామన్నారు. ఈ పథకమును విశాఖ జిల్లాలోని సీనియర్ సిటిజన్స్ అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. గత 13 గుర్తింపు శిబిరాలలో సహాయ సహకారములు అందించిన జిల్లా అధికార యంత్రాంగానికి పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ప్రధాని మోడీ ఈ ఆర్థిక సంవత్సరంలోపు 50 లక్షల మంది దివ్యాంగులకు ఉపకరణములు అందజేస్తారని అన్నారు. ఈ 13 గుర్తింపు శిబిరాలలో సుమారు మూడు కోట్ల రూపాయలకు పైగా విలువగల ఉపక రణములు లబ్ధిదారులకు నమోదు చేసుకున్నారన్నారు ఈ కార్యక్రమంలో నగర బిజెపి అధ్యక్షులు ఎం రవీంద్రారెడ్డి, కార్యక్రమ కోఆర్డినేటర్ రూపాకుల రవి కుమార్, విశాఖ జిల్లా ప్రభుత్వ వయోవృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జె మాధవి, అలిమ్కో శ్వేత, జీవీఎంసీ జోన్ 3 ఏపీ డి దుర్గాప్రసాద్, అలిమ్కో ప్రతినిధులు సౌమ్య రాజన్, నిఖిల్ , బిజెపి నేతలు దానేష్ , దాము యాదవ్ , వంశి యాదవ్, అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు

## గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా సీఎం జగన్ కృషి

(మొదటి పేజీ తరువాయి

నేరెళ్ల పూడి వరకు రెండు కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణానికి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా గిరిజనులంతా కలిసి మంత్రి బూడి కి అపూర్వ స్వాగతం పలికారు. గిరిజనులు ఏర్పాటు చేసిన ధింసా నృత్యాల కార్యక్రమంలో ఆయన పాల్గొని దింసా డాన్స్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఎన్నో ఏళ్ల నుంచి ఇబ్బంది పడుతున్న వాళ్ల కల నేటికి నెరవేరింది అన్నారు. బోడి గురువు మూడు నియోజకవర్గాలకు కేంద్ర బిందువుగా ఉందని, ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే మాడుగుల నియోజకవర్గంలో పాటు అరకు ఎస్.కోట నియోజకవర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. మట్టి రోడ్డు ఫార్మేషన్ పూర్తయిన వెంటనే మరో మూడున్నర కోట్లతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఒప్పించి నిధులు మంజూరు చేయించి తారు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి గిరిజన గ్రామాల కల పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జడ్పీటీసీ కర్రి సత్యం, యువజన విభాగం అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, కొప్పల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, తామరబ్బ చింతలపూడి సర్పంచ్లు టోకూరు రామకృష్ణ, దమ్మంగి బోడెమ్మ, ఎంపీటీసీ బండి గౌరమ్మ, ఏపీ వైయస్సార్ జిల్లా టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు చిరికి శ్రీనివాస రావు, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి, తాసిల్దార్ ఎం లక్ష్మి, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు గొర్రెపోటు రమాదేవి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఆడుదాం ఆంధ్ర'

(మొదటి పేజీ తరువాయి

ఆదేశాలను పాటిస్తామని అక్కడున్న అసంతృప్తివాదులతో పాటు మిగిలిన వారు కూడా హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇదిలావుండగా.. వర్గపోరును ప్రోత్సహించే నేతలు ఎవరనేది అధిష్టానం గుర్తించిందని.. ఆ నేతలు తీరు మార్చుకోకపోతే, అధిష్టానం కఠిన నిర్ణయాలు తీసుకుంటుందని వైవీ సుబ్బారెడ్డి స్పష్టంచేసినట్టు తెలుస్తోంది. భవిష్యత్‌లో పార్టీ పరువును బజారుకిడ్చే విధంగా.. గ్రూపు రాజకీయాల పేరిట రోడ్డు మీదకు రావద్దు అని, ఎదైనా వుంటే తనతో మాట్లాడాలని అంసతృప్తివాదులకు తెలియజేసినట్టు సమాచారం. ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ అన్నారు. ఈ క్రీడలను నిర్వహించేందుకు పంచాయతీరాజ్ శాఖ, మున్సిపాలిటీలు, విద్యాశాఖ, స్పోర్ట్స్ అథారిటీస్ నాలుగు శాఖలను కలిపి సమన్వయం పరిచినట్లు తెలిపారు. ఈనెల 26 నుండి 47 రోజులపాటు జరిగే ఈ వేడుకలను అత్యంత రమణీయంగా, కన్నుల పండుగగ జరిపి, కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలాన్నారు.

నరసన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర ఒలంపిక్ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ ప్రజలలో అవగాహన కల్పించేందుకు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభను వేలికి తీసేందుకు, క్రీడలు ఎంతగానో దోహదం పడతాయని, రాష్ట్రస్థాయిలో ఈ పోటీలకు మంచి ప్రచారం లభిస్తుందని, ప్రతిభవంతులైన క్రీడాకారులను తయారు చేయడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం అన్నారు. జిల్లాలో పండగ వాతావరణంలో 47 రోజులు నిర్వహించడం జరుగుతుందని, క్రీడా స్ఫూర్తి నింపడానికే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ముఖ్య ఉదేశ్యమన్నారు. ప్రపంచంలో అత్యంత గౌరవించబడిన వారు క్రీడాకారులు మాత్రమే అన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన, దార్శినికత, సత్సంకల్పాన్ని క్రీడాకారులు పూర్తి చేయాలన్నారు.సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, మునిసిపల్ కమిషనర్ చల్ల ఓబులేసు, కళింగకోమటి కార్పొరేషన్ ఛైర్మెన్ అందవరపు సూరిబాబు, డిఎస్డిఒ శ్రీధర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ముఖ్య ఉదేశాన్ని వివరించారు.ర్యాలీ ఏడు రోడ్లు జంక్షన్కు చేరుకున్న అనంతరం ర్యాలీలో పాల్గొన్న అందరు మానవహారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సిహెచ్ రంగయ్య, సెట్ శ్రీ సిఈఓ ప్రసాద రావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె చెన్నకేశవ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర రావు, యూత్ కోఆర్డినేటర్ ఉజ్వల్, సమాజ సేవకులు మంత్రి వెంకట స్వామి, మెంటాడ స్వరూప్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పలుకళాశాలల విద్యార్ధిని విధార్థులు, ఇండియన్ ఆర్మీ కాలింగ్ డైరెక్టర్, స్టూడెంట్స్, స్వచ్ఛంద సంస్థలు, వాకర్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి 'సింహా'ం!

(మొదటి పేజీ తరువాయి

హార్ట్ ఎటాక్‌తో జరిగిన మృతికి కూడా ఆయన వేధింపులే కారణమనే వాదన వినిపిస్తోంది. వినపించడమే కాదు.. గాజువాక జోన్ సిబ్బంది కోడైకూస్తున్నారట. అక్రమ సంపాదనతో జేబులు నింపుకోవడానికి టౌన్ ప్లానింగ్, రెవెన్యూతో పాటు అక్కడున్న పరిశ్రమల నుంచి వచ్చే సిఎస్సార్ నిధులను టార్గెట్‌గా చేసుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రేటర్ 'గాజువాక' జోన్‌లో వున్న వివిధ వార్డుల్లో నిర్మితమయ్యే అక్రమ నిర్మాణాలకు తనకు అవినీతి పైకం చెల్లించుకోవాల్సిందేనట. వంద గజాలైతే ఒకరేటు... రెండు వందల గజాల్లో శ్లాబ్ అయితే మరో రేటు అట. ఈ అవినీతి సోమ్ములు కోసం 'గ్రేటర్' సభ్యులతో కూడా కుమ్మక్కు అవుతూ.. నిబంధనలకు వ్యతిరేకంగా ఆ జోన్ 'బాస్' వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు... భవనాలకు అసెస్‌మెంట్స్ మదింపులో కూడా తన పవర్‌ను ఉపయోగిస్తూ... జీవీఎంసీ ఆదాయానికి గండి కొడుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఓ అపార్టుమెంట్‌లో తన సామాజికవర్గానికి చెందిన వారుండడంతో.. ఆ భవనం నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ, విద్యుత్ కనెక్షన్లను ఇప్పించేందుకు తన పవర్‌ను ఉపయోగించినట్టు తెలుస్తోంది. సులాబ్‌కాంప్లెక్స్ నిర్వహణకు గంగవరం పోర్టు నుంచి వచ్చే సిఎస్సార్ నిధులను కాస్త ఉపయోగిస్తూ వుంటారు. గంగవరం పోర్టు నుంచి సిఎస్సార్ కింద వచ్చే ఎటువంటి నిధులైనా జీవీఎంసీ కమిషనర్ పేరిట చెక్కున తీసుకోవాల్సి వుంటోంది. అయితే... ఈ అవినీతి 'సింహా'ం మాత్రం తన పేరిట రూ.5 లక్షల చెక్కును తీసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఆ రూ.5 లక్షలు ఎందుకు ఉపయోగించుకున్నారనేది ఆయనకే ఎరుక. అవినీతి కూపంలో చిక్కుకున్న ఇటువంటి జోనల్ 'బాస్'లను ప్రోత్సహిస్తే... భవిష్యత్‌లో జీవీఎంసీ ఆదాయానికి గండికొట్టే అవకాశమున్నట్టు పలువురు చెబుతున్నారు. ఇటువంటి అవినీతిపరులపై దృష్టిసారించాలని పలువురు కమిషనర్‌కు విజ్ఞప్తిచేస్తున్నారు.

# విశాఖలో సహజ నీటి గెడ్డల పరిరక్షణకు కృషి అవసరం

(మొదటి పేజీ తరువాయి

వ్యర్థాలు సహజ నీటి గెడ్డలలో కలుస్తూ, తీరప్రాంత జలాలను కలుషితం చేస్తున్నాయన్నారు. ఈ కారణంగా సముద్ర జీవులకు ప్రమాదం ఏర్పడుతుందని , గెడ్డలు ద్వారా సముద్రంలో చేరే వ్యర్థాల పరిమాణాన్ని తక్షణమే తగ్గించాల్సిన అవసరం ఉందని సూచించారు. సముద్ర తీర ప్రాంత నగరంలో సహజ నీటి గెడ్డల వ్యవస్థను అధ్యయనం చేసి మెరుగుపరిచేందుకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రధాన మౌలిక సదుపాయాల పెట్టుబడులకు సమాంతరంగా నీటి గెడ్డల వ్యవస్థను పునఃరుద్ధరించాల్సిన అవసరం వుందని సదస్సు నిర్ణయించింది.

# 'వ్యవసాయ వాణిజ్యం, ఉపాధి లక్ష్యం

విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్న్యూస్ :ఉతరాంధ్రలో సాగు భూమిని విస్తరింపజేయడంతో పాటు వాణిజ్య పంటల వైపు రైతులను మళ్లించాల్సిన అవసరం ఉందని పల్సస్ సీఈఓ గేదెల శ్రీనుబాబు అన్నారు. జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా ఉత్తరాంధ్ర రైతులతో శ్రీకాకుళంలో చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో సుమారు 30 లక్షల ఎకరాల సాగు భూమి ఉంటే, కేవలం 12 లక్షల ఎకరాలు మాత్రమే సాగులో ఉందని, నీటి కొరత కారణంగా 18 లక్షల ఎకరాలు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. సమృద్ధిగా నీటి వనరులు ఉన్నప్పటికీ, కాలువలు లేకపోవడం వల్ల 200 టిఎంసిల సామర్థ్యంలో కేవలం 25 టిఎంసిల నీటిని వినియోగిస్తున్నామన్నారు. వ్యవసాయ పురోగతికి అడ్డు తగిలే క్లిష్టమైన సమస్యలను ప్రస్తావించారు. వ్యవసాయం,

ఆహార ఆధారిత పరిశ్రమల ద్వారా లక్షల ఉద్యోగాలను సృష్టించడం, ఆర్థిక స్థితిగతులను పునర్నిర్మించడం, స్థిరమైన భవిష్యత్తును నిర్ధారించడంపై దృష్టి కేంద్రీకరించామని వివరించారు. వాణిజ్య పంటల సాగులో స్థానిక రైతులకు, వారి పిల్లలకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరాన్ని గేదెల శ్రీనుబాబు నొక్కిచెప్పారు. వివిధ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా దేశవ్యాప్తంగా ఉత్పత్తులను విక్రయించడానికి వారి పిల్లలకు డిజిటల్ మార్కెటింగ్ లో శిక్షణ అవసరమని సూచించారు. 50వేల మంది రైతులు, వారి పిల్లలు శ్రీకాకాళం, రాజాంలో ఈ ఈవెంట్‌లలో చురుకుగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమం సాంకేతికంగా అభివృద్ధి చెందడానికి, ఐక్యంగా ముందుకు సాగటానికి మరియు ఉత్తరాంధ్ర వ్యవసాయానికి సుసంపన్నమైన భవిష్యత్తు అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వైకాపా పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

(మొదటి పేజీ తరువాయి

నానా ఇబ్బందులకు గురవుతున్నారని సీఎం జగన్ ఏలికలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క అవకాశం అని నమ్మబలికి రాష్ట్ర ప్రజానీకానికి నట్టేట ముంచారని అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు. సీఎంగా జగన్ అధికారం చేపట్టిన వెంటనే ప్రజావేదికను కూల్చడం ద్వారా విధ్వంసకర పాలనకు తెర తీశారని అది చివరకు రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత, శ్రామిక, వ్యాపార వర్గాలు ఇలా ఒకటేంటి అందరి పట్ల ఇదే పరిస్థితి కొనసాగుతుందని అన్నారు. మరోమారు పొరపాటున జగన్కు అధికారమిస్తే రాష్ట్ర భవిష్యత్తు అంధకారం అవుతుందని గుర్తు చేశారు. తెదేపా అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని రామరాజ్య స్థాపనకు మరో మరో సీఎంగా ఆయన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత అవసరం మనకు ఉందన్నారు.పార్వతీపురం నుండి అది శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. అక్షర క్రమంలోనే కాకుండా అభివృద్ధిలో కూడా ఏపీ మొదటి స్థానంలో నిలవాలంటే చంద్రబాబు సీఎం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజల ఉత్సాహం, ఆదరణ కార్యకర్తల పటిష్ట కార్యాచరణ చూస్తుంటే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయదుందబి మోగించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. టిడిపి అరకు పార్లమెంట్ బాధ్యులు కిడారి శ్రావణ్ కుమార్, సాలూరు బొబ్బిలి కురుపాం పాలకొండ నియోజకవర్గం ఇన్చార్జిలు గుమ్మడి సంధ్యారాణి, బేబీ నయన, తోయక జగదీశ్వరి, నిమ్మక జై కృష్ణలు మాట్లాడుతూ అధిష్టానం దిశా నిర్దేశంతో పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో నూతన కార్యాలయం ఏర్పాటు జరిగిందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జనసేన మిత్రపక్షాలు ఎన్నికల్లో గెలవడం ఖాయమని రానున్న రోజుల్లో ఆ కోటమీదే అధికారం అని దేమా వ్యక్తం చేశారు. మన్యం జిల్లా నుండి నలుగురు అభ్యర్థులను గెలిపించుకుని చంద్రబాబుకు బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ నిర్వాహకులు పార్వతిపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బోనెల విజయచంద్ర మాట్లాడుతూ నూతన కార్యాలయం అన్నివేళలా అందరికీ అందుబాటులో ఉండి పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతుందని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో పార్టీలో భేదాభిప్రాయాలకు తావు లేకుండా అందరి సహకారం మద్దతుతో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని ముందుకు వెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు శ్రేణులు నాయకుల సహకారంతోనే పార్టీ ముందుకు నడుస్తుందని ఎటువంటి అపోహలకు తావు లేదని అన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరఫున అభ్యర్థి గెలవడానికి పార్టీ పెద్దలు స్థానిక నాయకులు పూర్తిస్థాయిలో మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు పార్టీ పెద్దలు జిల్లా పరిధిలోని ప్రజాప్రతినిధులు ఇతరులు హాజరయ్యారు.

# నాగార్జున వర్శిటీ వీసీని తొలగించాలి

### మాదిగ విద్యార్థుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు-సీఎం జగన్ మోహన్ రెడ్డి జోక్యం చేసుకోవాలి

### మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బయకాటి బెనర్జీ మాదిగ డిమాండ్




విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్న్యూస్ :మాదిగ విద్యార్థుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్న గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ చాన్సలర్ రాజశేఖర్‌ను ఆ పదవి నుంచి తొలగించాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బయకాటి బెనర్జీ మాదిగ డిమాండ్ చేశారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ సదస్సు నాగార్జున యూనివర్సిటీలో జరిపి తిరుతామన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో మాదిగల పట్ల వివక్షతను చూపిస్తున్న వైస్ చాన్సలర్ రాజశేఖర్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తొలగించాలన్నారు. జనవరి 6 న మాదిగ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన జాతీయ మహాసభకు యూనివర్సిటీలో అనుమతి నిరాకరించడం అన్యాయమన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ విషయంలో చొరవ తీసుకొని మాదిగ విద్యార్థుల జాతీయ సమావేశానికి అనుమతి ఇచ్చేందుకు వైస్ చాన్సలర్‌కు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇదే యూనివర్సిటీలో రాజకీయ పార్టీల సమావేశాలకు అనుమతి ఇచ్చిన వైస్ ఛాన్సలర్ మాదిగ విద్యార్థులు నిర్వహిస్తున్న సమావేశానికి మాత్రం అనుమతి నిరాకరించడం మాదిగల పట్ల కక్ష సాధింపు చర్యలేనన్నారు. ఇతర యూనివర్సిటీలలో బిసి, ఓసి కులస్తులు ఉన్న వైస్ చాన్సలర్ లు గతంలో ఆంధ్రా యూనివర్సిటీ, వెంకటేశ్వర యూనివర్సిటీలో మాదిగ విద్యార్థుల సమావేశాలకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. అలాంటిది మా సోదర కులస్తుడు ఎస్సీ మాల వర్గానికి చెందిన వైస్ చాన్సలర్ పట్టేటి రాజశేఖర్ మాత్రం మాదిగ సామాజిక వర్గానికి అనుమతి నిరాకరించడం అత్యంత బాధాకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వ పెద్దల అండదండలు వీసీకి ఉండటం వల్లనే మాదిగల పట్ల అవమానకరంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. సమావేశం అనుమతి కోసం ప్రభుత్వ పెద్దలైన సజ్జల రామకృష్ణారెడ్డిని కలవడానికి పలుమార్లు ప్రయత్నించినప్పటికీ నిరాశే ఎదురయిందన్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన ఓ ఎస్ డి దశరథ రామిరెడ్డి కి వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. అలాగే ఉన్నత విద్య శాఖ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ, జిల్లా సాంఘిక సంక్షేమ మంత్రివర్యులు మెరుగు నాగార్జున, పురపాలక శాఖ మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్, ఉన్నత విద్య శాఖ మండలి చైర్మన్ హేమచంద్ర రెడ్డి, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ లను ఎమ్మార్పీఎస్ ప్రతినిధి బృందం కలసి విజ్ఞప్తి చేసినప్పటికీ నిరాశే మిగిలిందన్నారు. రాష్ట్రంలో వైసీపీకి అత్యధికంగా ఓట్లు వేసిన మాదిగలను ఉక్కుపాదంతో అణచి వేయాలనుకోవడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. మాదిగల పట్ల ఇదే విధానాన్ని కొనసాగిస్తే రానున్న ఎన్నికల్లో మాదిగలు వైసిపికి దూరం కాక తప్పదు అన్నారు. ఈ సమావేశంలో సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ మెత్తల్లా చంద్ర, ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జి కడితి సాధు రావు, ఎమ్మార్పీఎస్ నేతలు తొత్తరమూడి శ్రీనివాస్, అంజూరి దీపక్, దేవాతి రాజేష్ బాబు, కింతాడ రాజశేఖర్, బాదం హనుమంతు రావు, వెంకట లక్ష్మి, గుమ్మడి హనుమంతు రావు, ధనల మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్‌కు నగరం ముస్తాబు

### చర్చిల్లో ఆదివారం అర్ధరాత్రి నుంచీ వేడుకలు

### నగరంలోని చర్చిలన్నింటికీ విద్యుద్దీపాలంకరణ

### శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున

విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్న్యూస్ :క్రిస్మస్ వేడుకల కోసం విశాఖ మహా నగరం ముస్తాబయ్యింది. నగరంలోని వందలాది చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. గత మూడు రోజుల నుంచీ నగరంలోని పలు వీధుల్లో క్రిస్మస్ వేడుకలను నిర్వహించిన నిర్వహకులు ఆదివారం రాత్రి నుంచే ఈ వేడుకలకు సమాయత్తమయ్యారు. తిరిగి క్రిస్మస్ రోజయిన సోమవారం కూడా ప్రార్ధనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఏసు ప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయం అని జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున పేర్కొంటూ జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. 'దైవ కుమారుడు జీసస్ మానవునిగా జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగగా జరుపుకుంటారు. ఏసుప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయం. తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించేలా మార్గనిర్దేశం చేసిన మహనీయునిగా క్రైస్తవులు ఆరాధిస్తారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమా, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలుగా చెబుతారు. ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ప్రజలకు ఉండాలని క్రైస్తవులు ప్రార్ధనలు చేస్తారు. రేసపువానిపాలెంలోని క్యూఎంబీ,జగదాంబ దరి ట్రినిటీ లూథరన్ , అల్లిపురంలోని కల్వరి బాప్టిస్ట్ చర్చి, వన్‌టౌన్‌లోని పురాతన ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి, ఊర్వశి దరి ఎయిర్‌పోర్టు బాప్టిస్ట్ చర్చి, బుచ్చిరాజు పాలెంలోని యెరూషలేము ప్రార్ధన మందిరంలలో క్రిస్మస్ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేశారు.



గాజువాక పారిశ్రామిక ప్రాంత యాత, శెట్టి బలిజ, గౌడ, శ్రీశైస, ఈడిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం కూర్మన్నపాలెం లో జరిగిన 'సహకులాల ఆత్మీయ సమ్మేళనం'లో శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్, విశాఖ శెట్టిబలిజ/యాత సంఘం నాయకురాలు కొల్లి సింహాచలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు



## అంగన్వాడీలు కొవ్వొత్తులతో నిరసన.

పోలాకి మేజర్ న్యూస్ : మండలంలో అన్ని గ్రామాల్లో అంగన్వాడీ కార్యకర్తలు , ఆయాలు పెద్ద ఎత్తున ఆదివారం కొవ్వొత్తులుతో ఆయా గ్రామాల్లో ర్యాలీ చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్త డి సరోజ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తల సమస్యలు పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. అంగన్వాడి జీతాలు దుర్భరంగా మారాయని అన్నారు. తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా జీతం ఇస్తామని మాట తప్పను మడమ తిప్పను అని హామీలు పాదయాత్రలో గుర్తుకురావా సీఎంగారు అంటూ కార్యకర్తలు పోరాడి న్యాయమైన కోరికలు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాల్లో కార్యకర్తలు కొవ్వొత్తులతో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.

### 13 వార్డులో 6వ రోజు

## గడపగడపకి ప్రభుత్వం

### - ఎంపీ ఎంవీవీ, కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ



ఆరిలోవ, డిసెంబర్ 24, మేజర్ న్యూస్ :జీవీఎంసీ 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన పాదయాత్రలో పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ ఏ ఎస్ ఆర్ నగర్ సాయి నగర్, శివ శంకర్ నగర్, శివాజీ నగర్-1 భగత్ సింగ్ నగర్, ప్రగతి నగర్, జై భీమ్ నగర్ లో గడపగడపకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తూర్పు ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు మహిళా అధ్యక్షురాలు శిరీష, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యాల సాగరిక వెంకట్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## గాదిరాజు ప్యాలెస్ లో టాయిలెట్ శానిటేషన్ ఎక్స్ పో

(మొదటి పేజీ తరువాయి

శాలను, "అడాప్ట్ ఎ పార్క్" అంకురార్పణ, టెర్రస్ గార్డెనింగ్ మరియు హోం కంపోస్టింగ్, జివిఎంసి ద్వారా పునర్నిర్మించిన పార్కులు, పొరుగు పార్కుల కోసం డిజైన్లు మరియు వ్యయ అంచనాలు మరియు ఇకో-వైజాగ్ ప్రణాళికలతో సహా వివిధ అంశాలను కమీషనర్ వివరిస్తారని అదనపు కమీషనర్ తెలిపారు.

## నేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి




**రావికమతం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** నేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ ఎం సూరీ అప్పారావు కోరారు మండలంలో కొత్తకోటలో ఆదివారం నిర్వహించిన జిల్లా నేత కార్మికుల సంఘ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చేనేత పరిశ్రమ కు ఆదరణ తగడంతో ఈ వృత్తిపై ఆధారపడ్డ చేనేత కార్మికులు వృత్తిలో ఇమడలేక వేరొక వృత్తిలో రాణించలేక సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణంగా ప్రభుత్వం చేనేత కార్మికులకు కొత్త మగ్గాలు ఇవ్వాలని, వీటికి అవసరమైన షర్టు కూడా ప్రభుత్వ నిర్మించాలని ముడిసరుకు అవసరమైన పెట్టుబడి సమకూర్చాలని కోరారు. తయారుచేసిన వస్త్రానన్న ప్రభుత్వ కొనుగోలు చేసి ఆప్కో అప్ ద్వారా మార్కెటింగ్ చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పప్పు రాజారావు బండారు ఆనంద్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చలిలో మగ్గుతున్న యాచకులకు రగ్గులు, దుప్పట్లు

### వైసిపి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ చే పంపిణీ



**అనకాపల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** అనకాపల్లిలో రోడ్డు పక్కనే చలిలో మగ్గిపోతున్న యాచకులు, అభాగ్యులకు రక్త చైతన్యకర్త, రాష్ట్ర ప్రాణదాత సేవా పురస్కార్ అవార్డు గ్రహీత కొమ్మోజ్ గణేష్ ఆధ్వర్యంలో ఆదివారం రగ్గులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ చే సుమారు రెండు వందల ఏభై మంది రోడ్డుపక్కన చలితో సతమతమౌ తున్న వారికి రగ్గులను అందజేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాలలో పాల్గొని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. అవసరమైతే తాను కూడా సహాయం చేసేందుకు సిద్ధమని భరోసా నిచ్చారు. ఏటా చలికాలంలో అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న కొమ్మోజు గణేష్, ఇతర వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ రేబాక మధుబాబు, 81వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమభాస్కర్, నారాయణరావు, ఉప్పల సాయి, రెడ్‌క్రాస్ కో–ఆర్డినేటర్ కోటేశ్వరరావు , ఉదయ్, జయంత్ , ఫణి , దుర్గారావు, రాజు, నాగ శ్రీను, వైసిపి నాయకులు రేబాక ఇంద్ర కుమార్, విల్లూరి రాజశేఖర్, గుండ్రాల గన్నారావు, ఆడారి రవికుమార్, సాలాపు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నాళ్లో వేచిన ఉదయం ఈనాడే ఎదురవుతుంటే



**రావికమతం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** ముచ్చట్లకు మురిపాలకు వయసుతో సంబంధం ఏముందని 66 ఏళ్ల వయసు గల క్లాస్మేట్స్ రుజువు చేశారు. మండలంలో కొత్తకోట జిల్లా పరిషత్ హైస్కూల్లో 1973లో పదవ తరగ తి పూర్తి చేసిన క్లాస్మేట్స్ 50 ఏళ్ల తర్వాత ఇదే పాఠశాలలో ఆదివారం సమావేశమయ్యారు. ఉద్యోగ వ్యాపార వ్యవసాయ చేతి వృత్తులలో జీవన పోరాటం సాగించి రిటైర్మెంట్ తీసుకొని మనుమలు మనుమరాలతో ఇళ్ల వద్ద గడుపుతున్న వారు చిన్ననాటి స్మృతులు నెమరు వేసుకోవాలన్న జోష్ తో శక్తిని అంతా కూడా గొట్టుకొని తమతో చదివిన స్నేహితులను కలుసుకునేందుకు ఆత్రంగా తరలివచ్చారు వేళ్ళమీద లెక్కపెట్టిన వారు మాత్రమే కొత్తకోట గ్రామంలో నివసిస్తున్నారు మిగిలినవారు ఇతర గ్రామాలు పట్టణాలుకు పెళ్లిళ్లు అత్తవారింటికి మహిళలు స్థిరపడ్డారు. వీరందరూ సమావేశమై అలనాటి చిలిపి చేష్టలు. అప్పట్లో ఆడుకున్న కోతికొమ్మచ్చి, గుటి బిళ్ళ, గోలి కాయలు ఏడు పెంకులు తదితర ఆటలను గుర్తు చేసుకున్నారు ఇంటి దగ్గరున్న తెచ్చుకున్న బెల్లపు ఉండలని కాకి ఎంగిలితో పంచుకున్న మధుర జ్ఞాపకాలను ఒకరితో మరొకరు పంచుకున్నారు. అనంతరం ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే నాగేశ్వరరావు జగన్ టీ చైర్మన్ అడ్డూరు నానాజీలను సత్కరించారు.

## జివిఎంసి 81 వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు గా హరికృష్ణ నియామకం



**అనకాపల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జివిఎంసి 81 వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు గా విల్లూరి హరికృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు ఆపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నుంచి ఉత్తర్వులు అందాయి. కాగా వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు గా నియమితులైన హరికృష్ణ ను ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పరుచూరి భాస్కరరావు పూలబొకేలు అందజేసి అభినందించారు. తనపై నమ్మకం తో పదవిభాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, పార్టీ సీనియర్ నాయకులు నాదెండ్ల మనోహర్,రాష్ట్ర అధికార ప్రతినిధి పరుచూరి భాస్కరరావు, జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు లకు హరికృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా హరికృష్ణ పదవి పట్ల పలువురు జనసేన శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మండలంలో కరజాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ



**మెళియాపుట్టి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** మండలంలో కరజాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఆదివారం శ్రీకాకుళం బాపూజీ కళామందిర్ లో వ్యాసరచన, వకృత్వపు, క్విజ్ పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో జి కీర్తన వకృత్వపు పోటీల్లో బి మహి క్విజ్ పోటీల్లో ఆర్ రాకేశ్, వరుణ్ ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ చేతుల మీదుగా బహుమతులు ప్రశంసా పత్రాలు అందించారు. విద్యార్థుల ప్రతిభ పట్ల స్థానిక ప్రధానోపాధ్యాయులు ఎల్ వెంకట్రావు ఉపాధ్యాయులు ఎల్ వెంకటాచలం, సూర్యనారాయణ తదితరులు అభినందించారు.

# గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా సీఎం జగన్ కృషి

**- రూ.2 కోట్లతో సమ్మెద, నేరెళ్ల పూడి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**

**- గిరిజన గ్రామాల్లో పర్యటించిన డిప్యూటీ సీఎం బూడి**

**- మంత్రి బూడికి అపూర్వ స్వాగతం గిరి జనం**

**దేవరాపల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. చింతలపూడి గిరిజన పంచాయతీ శివారు సమ్మెద గ్రామం నుండి బోడుగరువు మీదుగా నేరెళ్ల పూడి వరకు రెండు కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణానికి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా గిరిజనులంతా కలిసి మంత్రి బూడి కి అపూర్వ స్వాగతం పలికారు. గిరిజనులు ఏర్పాటు చేసిన ధింసా నృత్యాల కార్యక్రమంలో ఆయన పాల్గొని దింసా డాన్స్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఎన్నో ఏళ్ల నుంచి ఇబ్బంది పడుతున్న వాళ్ల కల నేటికి నెరవేరింది అన్నారు. బోడి గురువు మూడు నియోజకవర్గాలకు కేంద్ర బిందువుగా ఉందని, ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే మాడుగుల నియోజకవర్గంలో పాటు అరకు ఎస్.కోట నియోజకవర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. మట్టి రోడ్డు ఫార్మేషన్ పూర్తయిన వెంటనే మరో మూడున్నర కోట్లతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఒప్పించి నిధులు మంజూరు చేయించి తారు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం



జరుగుతుందన్నారు. ఎన్ని ఏళ్ల నుంచి గిరిజన గ్రామాల కల పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జడ్పీటీసీ కర్రి సత్యం, యువజన విభాగం అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, కొప్పుల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, తామరబ్బ చింతలపూడి సర్పంచ్లు టోకూరు రామకృష్ణ, దమ్మంగి బోడెమ్మ, ఎంపీటీసీ బంది గౌరమ్మ, ఏపీ వైయస్సార్ జిల్లా టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు చిరికి శ్రీనివాస రావు, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి, తాసిల్దార్ ఎం లక్ష్మి, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు గొర్రెపోటు రమాదేవి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నందవ గ్రామంలో వర్డ్ఆఫ్ గ్రేస్ ఫెలోషిప్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు



**మెళియాపుట్టి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** మండలంలోని పరశురాంపురం పంచాయతీ నందవ గ్రామంలో ఆదివారం రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గిరిజనులకు దుస్తులు పంపిణీ చేశారు. గ్రామంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. గ్రామస్తులంతా ఐక్యమత్యంతో మెలిగి అభివృద్ధిలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ ఎస్ ఆది నాయుడు, వైస్ ఎంపీపీ ప్రతినిధి పాడి అప్పారావు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్ రెడ్డి, పాస్టర్ ఎస్ అన్నయ్య, సర్పంచులు గణేష్ ప్రధాన్, పెద్దింటి చందర్రావు, ఎస్ గౌరీస్, కన్నబాబు, నారాయణ రావు, వెంకటరావు, సోమేశ్ పలువురు గిరిజన మహిళలు వృద్ధులు పాల్గొన్నారు.

## ‘లోకేష్‌ను చూస్తే’ జగన్ రెడ్డికి భయం పట్టుకున్నట్టుంది

### తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ ఎద్దేవా



**అనకాపల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ముగింపు సభకు ఐదు లక్షల పైబడి ప్రజలు పాల్గొనడంతో తాడేపల్లి పిల్లికి భయం పట్టుకుందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఎద్దేవా చేశారు. స్థానిక రింగ్ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి కేసుల్లో 16 నెలలు జైలు జీవితం గడిపిన జగన్ రెడ్డి ప్రత్యర్థులను తనవలే జైల్లో ఉంచాలని కక్షపూరితంగా చంద్రబాబు నాయుడు పై తెలుగుదేశం పార్టీ నాయకులు పైన అక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచుతున్నారని రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్యంగా, ప్రతిపక్షాలను ఎదుర్కోలేక ఓటమి భయంతో అరాచక పాలన సాగిస్తున్నారని, ఈ ప్రభుత్వాన్ని గద్దింపడానికి ఇప్పటికే ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని, ఈ ప్రభుత్వం పై ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పటికే ఉద్యమ బాట పట్టారని ఇక సాగనంపడమే తరువాయని నాగ జగదీష్ జోష్యం చెప్పారు. ఎన్నికల్లో ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన మాకు భయం లేదని చెప్పిన వైసీపీ నాయకులు తెలుగుదేశం జనసేన కూటమి చూసి భయపడుతున్నారని, ఎన్నికల్లో పోటీ చేయడానికి సైతం విముఖతను చూపుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో టిడిపి పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రేసుపూడి రమణ, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి విల్లూరి రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ప్రజాధనం దుర్వినియోగం

## కథనం పై సూర్య వార్తపై స్పందన

**- సచివాలయం కార్యదర్శి పై బదిలీ వేటు!**

**- పన్నుల నిధులు దుర్వినియోగం ఎంత అన్నది త్వరలో వెల్లాడి!**

**పెదబయలు, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండల కేంద్రంలో గల సీతగుంట, పెదబయలు మేజర్ పంచాయతీ లో స్థానిక సచివాలయ సెక్రటరీ జర్సింగి రవిరాజా ఇంటి పన్నులు, వ్యాపార షాపు పన్నులు, వారపు సంత ఆశీలు నిధులు, వినియోగదారుల నుండి వసూలు చేసి సకాలంలో పంచాయతీ ఖాతకు జమ చేయకుండా వ్యక్తిగతంగా నిధులు దుర్వినియోగం చేయడం. అక్రమవాసులు అనే వార్త సూర్య దినపత్రికలో వెలువడడంతో స్పందించిన ఎంపీడీవో పంచాయతీ సెక్రటరీ పై బదిలీ వేటు ఉత్తర్వులు శనివారం అందజేశారు .2019 ఆర్థిక సంవత్సరంలో విధుల్లో చేరి నిబంధనలకు విరుద్ధంగా వివిధ రకాల పన్నుల పేరిట అలాగే నో అబ్జెక్షన్ ధ్రువపత్రలకు, లబ్ధిదారుల నుండి వ్యక్తి గత ఖాతాలో సొమ్ము వసూళ్ళు చేస్తున్నట్లు అలాగే స్థానిక పంచాయతీ లో పూర్తి స్థాయిలో జమ చేయకుండా ఆర్థిక నిధులు అవకతవకలకు పాల్పడ్డారు,ఈ సంఘటనలపై కొంత మంది పంచాయతీ ప్రజా ప్రతి నిధులు దృష్టికి తెలపగా సెక్రటరీ నైజాం మరక పోవటం తో, తేది 15/12/23దిన స్పందన (గ్రీవెన్స్)కు ప్రాదేశిక సభ్యుల ద్వారా ఫిర్యాదు చేశారు. దీని జిల్లా కలెక్టర్/మెజిస్ట్రేట్ సానుకూలంగా స్పందించి వెంటనే ఎంక్వైరీ కి పెదబయలు ఎంపీడీవోకుఆదేశాలు జారీ చేశారు. తేది 21దిన స్థానిక ఎంపిడిఓ విగ్గిన్స్ సచివాలయం లో సర్పంచ్ పి మాధవరావు ,ఎంపీటిసి సభ్యులు కె బొంజుబాబు, సమక్షంలో పబ్లిక్ తెలియకుండా రహస్యంగా విచారణ జరిపి సమాచారం గోప్యంగా ఉంచారు, వీటిపై మేజర్ న్యూస్ ఫోకస్ పెట్టి , పంచాయతీ ప్రజాధనం దుర్వినయోగం అనే కథనం ప్రచురణకు తేది 23న ఎంపిడిఓ స్పందిస్తూ సదరు సెక్రటరీ జే. రవిరాజ కు తాత్కాలికంగా కుంతుర్ల పంచాయతీ లో( డుప్యుటేశన్) విధుల్లో చేరాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతానికి సెక్రటరీ పై ప్రాథమిక విచారణ మాత్రమే జరిగింది త్వరలో లోతుగా విచారణ చేసి నిధులు దుర్వినియోగంపై నిగ్గు తేలుస్తామని అధికారులు ప్రకటించినట్లు తెలుస్తుంది. ప్రాథమిక విచారణలో పదిమంది లబ్ధిదారులకు మాత్రమే విచారించినట్లు తెలుస్తుంది. నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు జారిలో సుమారు 150 మంది లబ్ధిదారుల నుండి అధిగ మతాధిలో డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తుంది. మరికొద్దిమంది పెద్ద మొత్తంలో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్స్ కొరకు సెక్రటరీ తమ వద్ద సొమ్ము వసూళు చేశారని ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు, జగన్న పాలనలో అవినీతి అక్రమాలకు ఇదే నిదర్శన మా? అంటున్నారు! ఏదిఏమైన అధికార్లు తీసుకొనే చర్యలపై వేచి చూడాల్సిఉంది! ఒక వైపు రాజకీయ నాయకులు అండ దండలు పావులుగా మరే అవకాశం కూడా లేక పోలేదు అంటున్నారు స్థానికులు పార్లమెంటుకు పట్టుకొమ్మలు పంచాయతీ కనుక ప్రజలూ కోరు కోనేది జవాబుదారితనం , కంచెను మేస్తే కాచేదెవరు? అనే చందంగాకనిపిస్తుంది. ఏది ఏమైనా నప్పటికీ అధికారులు దుర్వినియోగం నిధులు రిక్వైరీ సెక్రటరీ పై చర్యల కోసం వేచి చూడాల్సిందేనని పలువురు వేచి చూస్తున్నారు.

## ఘనంగా కళింగ సేవ సంఘం వన బోజనాలు



**ఆరిలోవ, డిసెంబర్ 24, మెజర్ న్యూస్ :** కంబాలకొండ ప్రాంతంలో నిర్వహించిన శ్రీ ముఖలింగ కలింగ సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వనభోజనాల కార్యక్రమం ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళా ఆస్పటల్ డాక్టర్. పైడి రమణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళింగ సంఘం అన్ని విధాల అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తన వంతు సంఘానికి సేవ చేయడానికి ముందుకు వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బిర్లంగి రామ్ నరేష్ మాట్లాడుతూ ఎన్నో సంఘాలు వస్తున్నాయని కానీ ప్రతి ఒక్కరు సంఘానికి తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించి కుల మతాలతో సంబంధం లేకుండా కుల మతాలతో సంబంధం లేకుండా అందరికీ సేవలందించాలని కోరారు. ప్రముఖ అక్షర కరణం పత్రిక ఎడిటర్ పూజారి సత్యనారాయణ మాట్లాడుతూ సంఘం పట్ల ప్రతి ఒక్కరు గౌరవం తో చుట్టుపక్కల వాళ్ళు ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో మెలగాలని అందరూ ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నంబాల అప్పారావు గౌరవ అధ్యక్షులు వడ్డేపల్లి రమణ, కోశాధికారి పూజారి రవి, మధురవాడ కలింగ అసోసియేషన్ అడ్మిన్ సిపాన వెంకట్రావు, సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి



**విజయనగరం టౌన్, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 26 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జరిగే మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని స్టేడియం పేటలో జరిగిన సమావేశంలో సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు ఏ. జగన్మోహన్రావు, బి .రమణ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం ఇస్తామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 11వ పిఆర్సి లో ఒక్కొక్క కార్మికునికి రూ “ 8000/లు వేతనం పెరగాల్సి ఉండగా 3000 పెంచి చేతులు దులుపుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులపై పరిరక్షణ పెరిగింది తప్ప సమస్యలు పరిష్కరించడం లేదని, సంవత్సరాల తరబడి దక్షిణ పరికరాలు, పనిముట్లు ఇవ్వటం లేదన్నారు. ఆప్కాస్ కారణంగా 60 ఏళ్ళు నందిని వారిని ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండానే ఇంటికి పంపిస్తున్నారని, వారి పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. కరోనాలో సైతం తమ ఆరోగ్యాన్నిపణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడిన మున్సిపల్ కార్మికులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నిరవధిక సమ్మెకు సిద్ధం కావాల్సి వచ్చిందని, ప్రజలంతా సహకరించి సమ్మెను బలపరచాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కుమారి,రమా,ఈశ్వరమ్మ ,రాధ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికుల హామీలు పరిష్కరించకపోతే డిసెంబర్ 27 నుంచి సమ్మెబాట తప్పదు!

## ఏఐటియుసి నేతలు హెచ్చరిక

**విజయనగరం బ్యూరో, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్మికులు గతంలో చేసిన సమ్మె సందర్భంగా అమలు చేసినవి కొన్ని, ఇంకా చేయాల్సిన హామీలను గాలికొదిలేశారని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎస్ రంగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ లు మండిపడ్డారు. ఇచ్చిన సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించకపోతే 2023 డిసెంబర్ 27వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెబాట తప్పదని హెచ్చరించారు. ఆదివారం ఉదయం సిపిఐ కార్యాలయం అమర్ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో సమ్మె కి సంభ మాట్లాడుతూ గత సమ్మె కి సంబంధించిన గోడ పత్రికలు విడుదల చేయడం జరిగింది. అనంతరం నేతలు మీడియాలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా ఉందని అన్నారు. కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అండర్ డ్రైనేజీ వర్కర్స్ మరణించిన వారికి 30 లక్షలు, ప్రమాదం జరిగిన వారికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని, జీవో నెంబర్ 30ని సవరించి స్కిల్ సెమిస్కిల్ వేతనాలు అమలు చేయాలని,. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 పెంచి ఇచ్చి పెండింగ్ లో ఉన్న ఈఎస్ఐ పీఎఫ్ పరిష్కారం చేయాలన్నారు, సచివాలయాలకు బదిలీని ఆపాలని పండగ సెలవులు ఇవ్వాలన్నారు. విధుల్లో మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని, డ్రైవర్లు, ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు కూడా మెడికల్ అలవెన్స్ ఇవ్వాలని, కరోనా సమయంలో తీసుకున్న కార్మికులను వీధుల్లో కొనసాగించాలి పని పరికరాలు హెల్త్ కిడ్స్ కొబ్బరినూనె చెప్పులు షూస్ బ్లౌజులు మాస్కులు



రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి రిటైర్మెంట్ తర్వాత పెన్షన్స్ సౌకర్యం కల్పించాలి సంక్షేమ పథకాలు అమలు చేయాలి ప్రభుత్వమే ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలి మున్సిపల్ కాలనీలో ఏర్పాటు చేయాలి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డులు ఇవ్వాలి ఈ డిమాండ్స్ అన్ని పరిష్కారం చేసే దిశగా మున్సిపల్ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి న్యాయం చేయాలని వారు కోరారు లేనిపక్షంలో ఈనెల 27వ తేదీ నుండి సమ్మెలోకి దిగుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జే.కామేష్, దలాయి శ్రీను, తుపాకుల శ్రీను, కిషోర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## దేమునీగుమ్మం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ



**అనకాపల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** అనకాపల్లి దేమునిగుమ్మం శ్రీ వేంకటే శ్వరస్వామి ఆలయంలో ఆదివారం మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు దేవస్థాన ఛైర్పర్సన్ సకల రాజ్యలక్ష్మి గోవిందరావు స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోనీ చేపల బజార్ వద్ద ఉన్న రామాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ వేంకటేశ్వరస్వామి ని కూడా ఆయన దర్శించుకున్నారు. ఈ సంధర్బంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర, సూరే సతీశ్, పచ్చికూర రాము, కార్యకర్తలు అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అగ్రరాజ్యంగా ఎదుగుతున్న భారత్



**రావికమతం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** శర వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గల్లా రాజేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రం జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఆదివారం వికసిత్ భారత్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే భారతదేశ ఎకానమీ గ్రోత్ అగ్రరాజ్యం తో పోటీ పడుతుందన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న దేశంలో పేదరిక నిర్మూలన చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వివిధ పథకాలు ప్ర వేశ పెట్టారని తెలిపారు ఈ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అదే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని రూప మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్ యోజన , కిసాన్ క్రెడిట్ కార్డ్ లను రైతులు సద్వినియోగపరచుకోవాలని కోరారు భారతీయ తంతి తపాలా శాఖ ప్రతినిధి సంతోష్ మాట్లాడుతూ సుకన్య సమృద్ధి యోజన పథకం లో ప్రతి ఒక్క అర్హులను చేర్చడానికి తమ శాఖ కృషి చేస్తుందని చెప్పారు. ఇప్పటికీ వంటగ్యాసులేని కుటుంబాలు ఉజ్వల రెండు పథకంలో భాగంగా ఉచిత వంట గ్యాస్ కనెక్షన్ పొందవచ్చునని మండల కేంద్ర సాయి చరిష్మా ఏజెన్సీ ప్రతినిధి పాతాళ స్వామి నాయుడు తెలిపారు మాతా శిశు మరణాలు తగ్గించేందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒకరికి పోషకాహారాన్ని అందిస్తున్నామని ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజిని తెలిపారు మండల పరిషత్ ఈవో పి ఆర్ డి విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీనివాస్ పంచాయతీ ఉప సర్పంచ్ గెంజి మోది నాయుడు పంచాయతీ కార్యదర్శి పాతాళ స్వామి నాయుడు మండల ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్ గోపీనాథ్ ఏఈఓ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# యువజన అధ్యక్షులుగా జుత్తు నేతాజీ



**జలుమూరు మండలం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** జలుమూరు మండల యువజన అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి జుత్తు నేతాజీని నరసన్నపేట బీసీ సెల్ యువ నాయకుడు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య శుభాకాంక్షలు తెలిపారు, సర్పంచ్ లు ఎంపీటీసీ లు, మండల పార్టీ అధ్యక్షులు, పలువురు వైస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు శుభాకాంక్షలు తెలియజేసారు

# కోవిడ్ పై అప్రమత్తం..!

## వైద్యాధికారి డాక్టర్ సాగర్ వర్మ వెల్లడి



**గరుగుబిల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** కోవిడ్ నియంత్రణకు అప్రమత్తతే ఆయుధమని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ క యనీ కరోతు సాగర్ వర్మ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం లో స్థానిక విలేకరులతో మాట్లా డారు. ప్రస్తుతం కోవిడ్ కేసులు బయటప డుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలమేరకు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశామని ఈసందర్భంగా పేర్కొన్నారు. కోవిడ్ పై తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్యసిబ్బందికి అవగాహన కల్పించడం జరుగు తుంద న్నారు. ముఖ్యంగా ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. భౌతిక దూ రం పాటించడంతోపాటు తరచూచేతులు శుభ్రం చేసు కోవడం మాస్కులు ధరించ డం, కాచిచల్లార్చిన నీటిని, వేడిఆహార పదార్థాలను ఆరగించాలన్నారు. అదేవి ధం గా సాధ్యమైనంత వరకు దూరప్రాంతాలకు ప్రయాణము వాయిదా వేసుకోవాల న్నారు. జలుబు, జ్వరము, చాతిలో నొప్పి తదితర లక్షణాలు కనిపించిన వెంటనే తగు జాగ్రత్తలు పాటిస్తూ తక్షణమే వైద్య సిబ్బందిని సంప్రదిం చాలని వైద్యాధికారి సాగర్ వర్మ కోరారు.

# అరకులోయలో ఓటర్ల అవగాహన ర్యాలీ



**అరకులోయ, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** అరకులోయ అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం ఓటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఓటింగ్ పై అవగాహన కల్పించేందుకుగాను భారీ ర్యాలీ నిర్వహించి ఓటర్లను చైతన్య పరిచారు. జైపూర్ జంక్షన్ వద్ద ప్రారంభమైన ఓటర్ల అవగాహన ర్యాలీ ఎండపల్లి వలస, అరకులోయ ప్రధాన రహదారి మీదుగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ప్రాంగణంలో ఓటింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఓటర్లకు ఓటింగ్ చేసే విధానం ఎలక్ట్రానిక్ యంత్రం వినియోగించడం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అరకులోయ తహసిల్దార్ ఎ. వేణుగోపాల్, స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్, రెవిన్యూ సిబ్బంది, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# అరుంధతి నగర్ లో వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం



**అనకాపల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** అనకాపల్లి గవరపాలెం అరుంధతి నగర్ లో ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ తలపెట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జరిగింది. జీవిఎంసి కమిషనర్ వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిది బారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను అందరూ వినియోగించు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి లబ్దిదారులతో కూడా వారు పొందిన సంక్షేమ పథకాల గురించి మాట్లాడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి అనకాపల్లి అసెంబ్లీ కన్వీనర్ బొడ్డేడ నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు మారిశెట్టి బాస్కరరావు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొండబాబు మాస్టారు, బిజెపి నాయకులు, లబ్ధిదారులు, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

# షిరిడి సాయి ఆలయంలో ఘనంగా సుదర్శనహోమములు

## పాల్గొన్న పలు ప్రాంతాలకు చెందిన భక్తులు



**గరుగుబిల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం లో ఆదివారం సుదర్శన హోమ ములు కార్యక్రమమును ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలకు చెంది న భక్తులు పాల్గొని సుదర్శన హోమములు జరిపించుకున్నారు. ఈ మేరకు ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంత రం ఆలయ ప్రాంగ ణంలో సుదర్శనహోమములు కార్యక్రమంను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగ కర్త అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వివిఎల్ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో అర్చకులు సత్తె నరసిం హాచార్యులు ఆధ్వర్యంలో సుదర్శన హోమంలు కార్యక్రమమును నిర్వహిం చామ ని కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధముగా పార్వతీపురంమ న్యంజిల్లా నుంచి పలు ప్రాంతాలకు చెందిన భక్తులు హోమములు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేశారు.

# తోటపల్లి చేరుకున్న శ్రీకనకదుర్గ అమ్మవారిరథం

## అమ్మవారి రథముకు స్వాగతం పలికిన చైర్మన్ సత్యనారాయణ, ఈవో సూర్యనారాయణలు



**గరుగుబిల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** విజయవాడ నుంచి వచ్చిన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం నుంచి వచ్చిన రథము తోటపల్లి చేరుకున్న సందర్భముగా ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మర్రాపు సత్యనా రాయణ దేవస్థానం కార్యనిర్వా హన అధికారి వివి సూర్యనారా యణలు ఘనంగా స్వాగతం పలికారు. రావివలస, ఖడ్గవ లస జంక్షన్ మీదుగా శ్రీకనక దుర్గ అమ్మవారిరథము తోట పల్లి చేరుకుంది. ఈ సందర్భంగా తోటపల్లి తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీకనకదుర్గ అమ్మవారి కి ప్రత్యేక పూజలు జరిపారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదములను అందజేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది మరిశర్ల బలరామునా యుడు, మా ర్కొండ మురళినాయుడు, గంట శ్రీధర్ నాయుడు, పోలిరాజు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణంకి ఎంపీపీ హామీ



**వజ్రపు కొత్తూరు, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఈరోజు ఉదయం వజ్రపుకొత్తూరు మండల ఎం.పి.పి. గౌరవ ఉప్పర పల్లి. ఉదయ్ కుమార్ గారు వచ్చి మర్రిపాడు ఆర్ బి రోడ్ నుండి కోనేరు.జోగులు తోట మీదుగా లడబంద చెరువు వరకు గ్రావెల్ రోడ్ నిర్మాణం చేపట్టాలని గరుడ భద్ర పంచాయతీ సర్పంచ్ శ్రీమతి గూడ గిరిజ ఈశ్వరరావు కోరగా వెంటనే ఆయన స్పందించి రెండు లక్షలు రూపాయలు ఎం.పి.పి. నిధులు నుండి కేటాయిస్తానని మాట ఇవ్వటం జరిగింది. అందుకు పంచాయతీ ప్రజలు తరుపున,స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు.అతి త్వరలో ఆ నిర్మాణం చేపట్టి పూర్తి చేసి అక్కడ ఎన్నో ఏళ్ల నుండి నివాసం ఉంటున్న కుటుంబానికి కానుకగా అందిస్తామని సర్పంచ్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్, ఎం.చందు, కే.దిల్లిరావు,సాన.కృష్ణ, ఎం.రఘు, ఎం.లక్ష్మమ్మ లు పాల్గొన్నారు.

# ఘనంగా నూకంబిక అమ్మవారి వార్షికోత్సవం

**రావికమతం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** మండలంలో మేడివాడ గ్రామ దేవత నూకాంబిక వార్షిక మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి అమ్మవారి ఆలయానికి దర్శనం కోసం భక్తుల పోటెత్తారు వీరికి అవసరమైన సౌకర్యాలను ఉత్సవ కమిటీ ప్రతినిధి వజ్రపు ఈశ్వర నరసింహమూర్తి తదితరులు సమకూర్చారు ఈ సందర్భంగా రాత్రి ఏర్పాటుచేసిన సంస్కృతి కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి ఆలయం వద్ద అత్యధిక ఆధునిక బాణాసంచా కాల్పులు ఉత్సవానికి హైలెట్ గా నిలిచాయి.

# జనవరి 5న విజయవాడ దళిత ఆత్మీయ సభను విజయవంతం చేయాలి

## రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షులు జి.దేవానందం పిలుపు



**అనకాపల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** విజయవాడలో జనవరి 5 న జరగబోయే దళిత ఆత్మీయ సభ ను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షులు జి. దేవానందం తెలిపారు. స్థానిక ఉడ్ పేట లోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఎస్.సి మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈసందర్భంగా దేవానందం మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి నుంచి జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం దళితుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. కేంద్రంలోని మోడీ గట్టి సంకల్పంతో ఉన్నారన్నారు. దళితుల కోసం కేంద్రం అనేక పథకాలు అమలు చేస్తుందని దేవానందం తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఎస్.సి ఎస్.సి మోర్చా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయబాబు, ఎస్.సి మోర్చా జిల్లా అధ్యక్షులు ఎం. కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రతో ప్రతిభా వంతులకు ఆకాశం

## - క్రీడల్లో అధిక సంఖ్యలో పాల్గొనాలి

## - ఎంపీపీ రామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు

**గరుగుబిల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలు ప్రతిభా వంతులైన క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు రామారా వు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు అన్నారు. ఈమేరకు మండల కేంద్రంలో ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల26నుంచి ప్రారంభం కానున్న ఆడదాం ఆంధ్ర క్రీడలు పోటీలు ప్రారంభం కానున్నా యని పేర్కొన్నా రు.ప్రతిభావంతులైన క్రీడాకారు లను ఆడుదాంఆంధ్ర ద్వారా దేశానికి పరిచయం చేయడానికి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. 15సంవత్స రాలు పైబడిన యువతీ,యువకులు సమీపం లోని గ్రామ సచివాలయాల్లో పేర్లు నమోదు చేసు కోవాలని ఎంపీపీ రామారావు, జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడులు కోరారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ సత్తాచా టాలని కోరారు.గ్రామస్థాయి మండల నియోజకవర్గ జిల్లా రాష్ట్ర స్థాయిలో ఈక్రీడాపోటీలు జరుగుతాయన్నారు.అదేవి ధంగా క్రీడా పోటీలకు మైదా నాలు సిద్ధం చేయాలని పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొ నేలా మరింత ప్రచారం చేయా లని ఎంపీడీవో జి పైడితల్లి, ఎం ఈఓ నగిరెడ్డి నాగభూషణ రావుతో పాటు గ్రామపంచాయ తీ కార్యదర్శులకు సూచించారు.

# అంగన్వాడీల సమ్మెకు 'టిడిపి' నాయకులు మద్దతు

## మద్దతు తెలిపిన అరుకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి సత్తిబాబు



**గరుగుబిల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** సమస్యలు పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ సమ్మెబాట పట్టిన అంగన్వా డీలకు మద్దతుగా తెలుగుదేశం పార్ట నాయకులు ఆదివారం సంఘీభావం తెలియజేశారు. ఈమేరకు అరుకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనా రాయణ (సత్తిబాబు)తదితర నాయకులు అంగన్వాడీలు చేపట్టిన రిలేనిరాహార దీక్షలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్ష ణమే పరిష్కరించాలని డిమాం డ్ చేశారు. అంగన్వా డీల సమ స్యలు పట్ల రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని విమర్శించారు. సచివాలయ సిబ్బంది వాలంటీర్లతో అంగ న్వాడీ కేంద్రాలు నడిపించాలని చూడడం అవివేకమైన చర్య అని పేర్కొన్నారు.ఇప్పటికైనా అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కండేన బలరాం నాయుడు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు చింతాడ గౌరమ్మ, మర్రాపు సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక పాలన చేరువ చేసిన జగన్మోహన్ రెడ్డి

## - ఎంపీపీ రామారావు



**గరుగుబిల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పారద ర్శక పాలన చేరువ చేశా రని,అదేవిధముగా సంక్షేమ పథకాలకు సంబంధించిన ఆర్థిక లబ్ధిని నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే జమచేసే వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలో ఆదివారం చుక్కల రవికుమా ర్ ఇంటిలో జరిగిన శుభకార్యంలో పాల్గొన్న సంద ర్భంగా ఎంపీపీ రామారావు విలేకరులతో మాట్లాడారు. దేశంలో ఏరాష్ట్రంలో అమలుకాని సంక్షేమ పథకాలను ప్రస్తుత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందించడం జరు గుతోందని ఈసందర్భంగా గుర్తుచేశారు.పార్టీలకతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డికే దక్కుతుందన్నారు.సంక్షేమంతోనే అభివృద్ధి అనినిరూపించి పలురంగాల్లో విప్లవాత్మక మార్పులతో మేలు చేసిన జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీ ర్వదించాలని కోరారు.ఈస మావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు బోను చంద్రశేఖరరావు,అక్కేన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు వస్త్రాలు, నిత్యావసర వస్తువులు పంపిణీ



**అనకాపల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా లోని లక్ష్మీదేవి పేట, తుమ్మపాల, గొలగాం, కశింకోట తదితర ప్రాంతాల్లో గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు వస్త్రాలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ప్రతి ఏటా వలె ఈ ఏడాది డిసెంబర్ నెలలో సుమారు 150 మంది నిరాశ్రయులయిన పేదలకు రగ్గు లు తో పాటు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన కశింకోట ఎస్.ఐ జక్కుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమవంతుగా ఆర్థిక సహాయం అందించడం మంచిదన్నారు. కాగా నిరంతరం వివిధ రకాల సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న అనకాపల్లి గ్రీన్ క్లబ్ సేవలను ఆయన కొనియాడారు. విశ్రాంత ఉపాధ్యాయులు శిష్టా తమ్మిరాజు మాట్లాడుతూ నిరాశ్రయులైన పేదలకు ఎంతోకొంత సహాయం అందించడం ప్రతి ఒక్కరూ చేయాలన్నారు. ఇటువంటి సేవాకార్యక్రమాలు చేపట్టే విధంగా అందర్నీ చైతన్య పరుస్తున్న అనకాపల్లి గ్రీన్ క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొణతాల రామలింగస్వామి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కొణతాల లక్ష్మీ పార్వతి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకులు కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్, బేతాళం శేషసాయి, నయిశెట్టి సత్తిబాబు, కర్రి హనుమంతరావు, యల్లపు సూరి అప్పారావు, పెంటకోట సూరి అప్పారావు, పోలమరశెట్టి విజయ, పెంటకోట భాగ్య లక్ష్మి, ఆశాలత అధికసంఖ్యలో సంఘ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజ స్తంభముకు అవసరమైన సోమితి చెట్టుసిద్ధం

## ఈవో సూర్యనారాయణ, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సత్యనారాయణలు వెల్లడి



**గరుగుబిల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** తోటపల్లి శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయం పునర్నిర్మాణం పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ మేరకు శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగముగా ఆలయం ముందు ఏర్పాటు చేయ నున్న ధ్వజస్తం భము నిర్మాణముకు అవసర మయ్యే సోమితిచెట్టును దేవస్థానం అధికారులు సిద్ధం చేశారు.ధ్వజస్తంభంకు అవస రమైన సోమతిచెట్టు శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయంకు చేరుకుందని దేవస్థానం కార్యనిర్వాహ ణాధికారి వివి సూర్యనారాయణ, ఆలయట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మర్రాపు సత్య నారా యణలు తెలిపారు. ధ్వజ స్తంభం నిర్మాణం నిమిత్తం అవసరయ్యే సోమితిచెట్టును దేవస్థానమునకు తీసుకు వచ్చారు. ఈ మేరకు ధ్వజస్తంభ మును తయారు చేసిన అనంతరం త్వరలోనే ప్రతిష్టిం చడం జరుగుతుందని ఈవో సూర్య నారాయణ తెలిపారు.

# 13వ రోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె

## - సమస్యలు పరిష్కరించేం తవరకు సమ్మెకొనసాగిస్తాం



**గరుగుబిల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** సమస్యలు పరిష్కా రం కొరుతూ అంగన్వాడీవర్క ర్లు,మరియు హెల్పర్లు చేపట్టిన సమ్మె కార్యక్రమం 13వరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆది వారం అంగన్వాడివర్కర్లు, హెల్పర్లు ప్రధాన రహదారిపై మానవహారం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ ప్రాజెక్ట్ నాయకులు చింతాడ గౌరమ్మ, మర్రాపు సావిత్రి తదితరులు మాట్లా డుతూ అంగన్వాడీల సమ స్యలు పరిష్కారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రనిర్లక్ష్యం ప్రదర్శించడం పట్లనిరసన వ్యక్తంచేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా తనమొండి వైఖరిని విడనాడి అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని డిమాం డ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికుట్రలకు పాల్పడి సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నం చేసినా వెనక్కి తగ్గేదేలేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీలు,హెల్పర్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలకు చర్చలు సిద్ధం

## పలు గ్రామాల్లో విద్యుత్ దీపాలంకరణలు ఏర్పాటు

**గరుగుబిల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకల కు చర్చిలను సిద్ధం చేశారు. సోమవారం జరగనున్న క్రిస్మస్ వేడుకలకు చర్చిలను ప్రత్యేక విద్యుత్ అలంకరణలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ మేరకు మండల పరిధిలోని రావుపల్లి,గరుగు బిల్లి, కొత్తపల్లి, పెదగుడబ, గొల్లవానివలస, బురద వెంకటాపురం, శివ్వాం, నాగూరు, తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుక లను ఘనంగా నిర్వహించేం దుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. క్రిస్మస్ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలను చేయనున్నారు.

# మాడుగుల పూర్వవిద్యార్థుల ఐదు దశాబ్దాల ఆత్మీయ కలయిక



**అనకాపల్లి, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** అనకాపల్లి పి.వి.జే.ఆర్ రిసార్ట్స్ ప్రాంగణంలో ఆదివారం మాడుగుల జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుకున్న పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక జరిగింది. 1977 లో ఎస్ఎస్ సి చదువుకున్న పూర్వవిద్యార్థులందరూ ఒకచోట కు చేరి వయస్సు ను లెక్క చేయక సందడి చేశారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొన్నారు. ఉద్యోగ రీత్యా ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలో ఉన్నవారంతా హాజరై కుటుంబ నేపథ్యం తెలియపరచుకుంటూ ఆనందం పరవశ మయ్యారు. మరొక విశేషమేమిటంటే ఎనిమిదవ తరగతి చదువుతున్నప్పుడు క్లాస్మేట్స్ అందరూ పిక్నిక్ వెళ్లారు. తరువాత ప్రతి ఏటా ఇలానే పిక్నిక్ కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అలాగే ఇంటర్మీడియట్ వేర్వేరు కళాశాలలో చదువుతున్నప్పటికీ అందరం ప్రతి ఏటా కలిసి ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవాలని తీర్మానించుకున్నారు. అదే విధంగా చదువులు పూర్తయి ఉద్యోగాలలో కొందరు, వ్యాపారాలలో మరికొందరు స్థిరపడినప్పటికీ వారి ఆత్మీయ సమ్మేళనానికి ఎటువంటి ఆటంకాలు అడ్డుకానే కాలేదు. ఇదిలావుంటే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎక్కడ ఉన్నప్పటికీ, ఎవరింట్లో శుభకార్యం జరిగినా అందరూ కలుస్తుండడం మరో విశేషం. అదే విధంగా ప్రతి ఏటా డిసెంబర్ నెలలో సమ్మేళనానికి తప్పక హాజరు కావాలన్నది వారి నిర్ణయం. ఇప్పటికీ అదే కొనసాగిస్తూ వస్తున్నారు. వారిలో కొందరు దురదృష్టవశాత్తు కాలం చేసినప్పటికీ వారి స్మృతులను గుర్తుకు తెచ్చుకుంటూ గత నలభై ఏళ్లుగా ప్రతి ఏటా అందరూ కలుసుకుంటూ ఉంటారు. ఇప్పుడు అందరూ అరవై ఏళ్లు పైబడిన వారే. వీరిలో చాలా మంది ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడిన వారున్నారు. డి. సాయిబాబా అనకాపల్లి పౌర సంబంధాల అధికారిగా, వి.వి.రాజారావు విజయవాడ సైనిక సంక్షేమాధికారిగా, జె. డి. చక్రవర్తి హెడ్మాస్టర్ గా పనిచేస్తున్నారు. జె. శ్రీనివాసరావు (జె. ఎస్.ఆర్) టెలిఫోన్ అధికారిగా, విశ్వనాథం, ఏ.ఎస్.డబ్ల్యూఓ గా, పనిచేసి రిటైర్ అయ్యారు. కే.సత్యారావు, ఏ.బి. ప్రసాద్, పి.ప్రకాశం దొర, బి. అప్పలరాజు, ఏ.లక్ష్మణరావు, ఎస్.నరసింహమూర్తి తదితర మిత్రులందరూ ఆత్మీయ సమ్మేళనంలో కలిసి గత స్మృతులు, కుటుంబ పరిస్థితుల గురించి చర్చించుకోవడం జరిగింది. కాగా ఈ ఆత్మీయ సమ్మేళనం ఎందరికో స్ఫూర్తిగా నిలవాలని అనకాపల్లి డిపిఆర్ ఓ సాయిబాబా అశాభావం వ్యక్తం చేశారు.

# మిద్దె తోట - పచ్చదనానికి ప్రతీక, ఆరోగ్యకరం, ఆర్థిక లాభం

**విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:**విశాఖ నగరాన్ని ఎకో-వైజాగ్ గా అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ఎకో-గ్రీన్ కార్యక్రమాలలో భాగంగా టెర్రస్ గార్డెన్ అభివృద్ధి నేపథ్యంలో నగరంలో ప్రతి ఇంటిపై, బహుళ అంతస్తుల భవనాలపై మిద్దే తోటలు ఎర్పరచుకోవాలనే అవగాహనను కల్పించడంలో సిటి టెర్రస్ గార్డెన్ (సిటిజి) బృంద సభ్యుల కృషిని జివిఎంసి కమీషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ ఆదివారం ఒక పత్రిక ప్రకటన ద్వారా అభినందించారు. నగరంలో టెర్రస్ గార్డెన్స్ అభివృద్ధికి సంబంధించి కమీషనర్ ఇటీవల నిర్వహించిన సమావేశానికి స్పందిస్తూ సిటిజి గ్రూప్ సభ్యులు జివిఎంసి అధికారులతో కలసి జోన్-2, వార్డు-8 యెండాడ, రాజీవ్ నగర్ కాలనీలో టెర్రస్ గార్డెనింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించి 100 మందికి పైగా ఇళ్లను సందర్శించి టెర్రస్ గార్డెనింగ్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం ఒక శుభ పరిణామమన్నారు. టెర్రస్ గార్డెనింగ్ అనేక ప్రయోజనాలను అందజేస్తుందని, కాలుష్య నియంత్రణ, మెరుగైన గాలి నాణ్యత, వాతావరణ ప్రభావాన్ని తగ్గించడం, ఖర్చు ఆదా,



## జీవీఎంసీ కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ





ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం మరియు పచ్చదనం పెంపొందించడంపై వివరించారన్నారు. సిటిజి గ్రూపు సభ్యులు నివాసితులకు వివరించి వివిధ రకాల కూరగాయల విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఇంటిపై టెర్రస్ గార్డెనింగ్‌ను ఏర్పాటు చేసుకోవడం వలన కూరగాయలు, పండ్లు, పూలు కొనుగోలు చేయవలసిన అవసరం లేకుండా ఖర్చును ఆదా చేసుకోవచ్చని మరియు ఆరోగ్యానికి మేలు చేసే సేంద్రియ ఉత్పత్తులను పండించుకోవచ్చన్నారు. ప్రతి ఇంటిలో ఇంటి తడి వ్యర్థాల నుండి ఎరువును తయారు చేసుకొని మొక్కలకు ఉపయోగించుకోవచ్చన్నారు. ఈ నగరంలో 50% గ్రీన్ కవర్‌ను సాధించడం ద్వారా పచ్చదనం మరియు పరిశుభ్రమైన వాతావరణాన్ని పెంపొందించే సామర్థ్యాన్ని నగరం కలిగి ఉంటుదన్నారు. ఇటువంటి ప్రయత్నాలు వలన కాలుష్యం గణనీయంగా తగ్గడమే కాకుండా నిర్వాసితులకు మెరుగైన, ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదం చేస్తాయని, టెర్రస్ గార్డెనింగ్ ప్రారంభించడానికి ఇతరులను ప్రోత్సహించాలనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు సిటిజి సభ్యులను కమీషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో 2వ జోనల్ కమీషనర్ కె.కనకమహాలక్ష్మి, యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.వి.పాపునాయుడు, ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.లక్ష్మి, 8వ వార్డు కార్పొరేటర్ లోడగల అప్పారావు, %యా=ఖ (ఖచీణూ%) కోఆర్డినేటర్ శ్రీనివాస రాజమణి, ఎపిడి గంగాధర్ మరియు సిటిజి గ్రూప్ కో-ఆర్డినేటర్ ఐశ్వర్య మరియు ఇతర సిటిజి సభ్యులు పాల్గొన్నారు.



# నగర ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు

## నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్: నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నగర ప్రజలందరికి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలియజేసారు. నగర ప్రజలందరు ఒకరి పట్ల ఒకరు ప్రేమ, క్షమ, దయ కలిగి ఉండి కలిసి మెలిసి ఆనందముగా ఈ క్రిస్మస్ పండగను జరుపుకోవాలని అందరికీ హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండగ నాడు యేసు క్రీస్తు ప్రభు వారి చల్లని దీవెనలు ఈ నగర ప్రజలందరికి కలగాలని ఆమె ఆకాంక్షించారు.

# ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు

## - జిల్లా కలెక్టర్ డా ఎ మల్లిఖార్జున.

**విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని కలెక్టర్ డా. ఎ .మల్లిఖార్జున జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. "యేసుక్రీస్తు" గొప్ప మహనీయుడు, శాంతి దూత అని పేర్కొన్నారు. శత్రువులను మిత్రులుగా మార్చి, వారు శాంతి మార్గంలో పయనించేలా ప్రేమను చూపారని, వారి మార్గం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. జిల్లాలోని క్రిస్టియన్ సోదర, సోదరీమణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహల మధ్య జరుపుకోవాలని కోరారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# యుత్ ప్రెసిడెంట్ గా హరి



**భీమునిపట్నం,డిసెంబర్ 24 మేజర్‌న్యూస్ :** భీమునిపట్నం మండల వైసీపీ పార్టీ యుత్ ప్రెసిడెంట్ గా తాళ్లవలస పంచాయతీకి చెందిన చిల్ల.హరి రెడ్డి నియమితులు అయ్యారు. వైయస్సార్సీపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గంలోని యూత్ అధ్యక్షుల జాబితాను పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం విడుదల చేసింది.ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ...ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి,ఎమ్మెల్యే అవంతి చోరవతో ఈ పదవి వచ్చిందని తెలిపారు. పార్టీ అభ్యున్నతకై రానున్న ఎన్నికలలో వైసీపీ పార్టీ బలపరిచిన వ్యక్తి గెలుపుకై కృషి చేస్తానని తెలిపారు.

# 48 సం.లుగా మాడుగుల మిత్ర బృందం సమ్మేళనం



అనకాపల్లి , మేజర్ న్యూస్ ప్రతినిధి,వారంతా మాడుగుల జిల్లా పరిషత్ హై స్కూల్లో 1977 ఏడాది ఎస్ ఎస్ సి విద్యార్థులు. వారు 8వ తరగతి చదువుతున్నప్పుడు క్లాస్మేట్స్ అందరూ పిక్నిక్ వెళ్లారు. తరువాత ప్రతి సంవత్సరం పిక్నిక్ కు వెళ్లేవారు. ఇంటర్మీడియట్ వేరు వేరు కళాశాలలో చదువుతున్నప్పటికీ అందరం ప్రతి సంవత్సరం కలిసి ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవాలని తీర్మానించుకున్నారు. అదేవిధంగా చదువులు పూర్తయి ఉద్యోగాలు వ్యాపారాలలో స్థిరపడినప్పటికీ ఇప్పటికీ వారి ఆత్మీయ సమ్మేళనం ఏ ఆటంకాలు లేకుండా జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో ఎక్కడ ఉన్నప్పటికీ, ఎవరింట్లో శుభకార్యం జరిగినా అందరూ కలుస్తారు. అదేవిధంగా డిసెంబర్ మాసంలో సమ్మేళనానికి తప్పక హాజరు అయ్యేవారు. వారిలో కొందరు దురదృష్టవశాత్తు కాలం చేసినప్పటికీ వారి స్మృతులను గుర్తుకు తెచ్చుకుంటూ 47 ఏళ్లుగా ప్రతి సంవత్సరం అందరూ కలుసుకుంటూ ఉంటారు. దానిలో భాగంగా ఆదివారం 48వ సంవత్సరం అనకాపల్లి బొజ్జన్న కొండ వద్ద గల పివిజెఆర్ రిసార్ట్ లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఇప్పుడు అందరూ 60సం.లు పైబడిన వారే. వీరిలో డి. సాయిబాబా అనకాపల్లి పౌర సంబంధాల అధికారిగా, వి.వి.రాజారావు విజయవాడ సైనిక సంక్షేమాధికారిగా, జె. డి. చక్రవర్తి హెడ్మాస్టర్ గా పనిచేస్తున్నారు. జె. శ్రీనివాసరావు (జె. ఎస్.ఆర్) టెలిఫోన్ అధికారిగా, విశ్వనాథం, ఏ.ఎస్.డబ్ల్యూఓ గా, పనిచేసి రిటైర్ అయ్యారు. కే.సత్యారావు, ఏ.బి. ప్రసాద్, పి.ప్రకాశం దొర, బి. అప్పలరాజు, ఏ.లక్ష్మణరావు, ఎస్.నరసింహమూర్తి తదితర మిత్రులందరికీ ఆత్మీయ సమ్మేళనంలో కలిసి గత స్మృతులు, కుటుంబ పరిస్థితుల గూర్చి చర్చించుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందని డి పి ఆర్ ఓ సాయిబాబా తెలిపారు.

# చదువే మనిషి కి జీవన మార్గం...ఎంపీపీ వాసు రాజు




**భీమునిపట్నం,డిసెంబర్ 24 మేజర్‌న్యూస్ :** .చదువే మనిషికి జీవనం మార్గంమని ఎంపీపీ దంతులూరి వాసురాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన భీమిలి మండలం దాకమర్రి జడ్పీ హైస్కూల్ 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాప్ లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం కోసం విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ట్యాప్ లు అందిస్తుందని తెలిపారు.ప్రతి విద్యార్థి ఆర్థికంగా,సామాజికంగా ఎదగాలంటే చదివే మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో దాకమర్రి సర్పంచ్ చెల్లూరి. పైడప్పుడు,ఎంపీటీసీ నగేష్,మండల వైసీపీ పార్టీ ప్రెసిడెంట్ గాడు. శ్రీను,పంచాయతీ కార్యదర్శి రఘుబాబు, విద్య కమిటీ చైర్మన్ బి. అప్పన్న,హెచ్ఎం కే. సన్యాసినాయుడు,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



హనుమంత్ వాక భక్త తుకారామ్ ఆలయంలో హనుమన్ వత్ర మహోత్సవంలో పాల్గొన తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు ప్రాతులు కాగలరు (మేజర్‌న్యూస్ విశాఖపట్నం)

# 'పుంగనూరు చరిత్ర' పుస్తకావిష్కరణ

**- 90 ఏళ్ల రామచంద్రారెడ్డి ఆదర్శనీయులు**

**- అంబేద్కర్ యూనివర్సిటీ మాజీ వీ.సి ఆచార్య హనుమంతు లజపతిరాయ్**



**కంచరపాలెం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:**ఆంధ్రుల చరిత్రలోని అంతర్లీనంగా డాక్టర్ ఎం రామచంద్రారెడ్డి రాసిన "పుంగనూరు చరిత్రనాతో నేను" పుస్తకాన్ని ఆదివారం డాబాగార్డెన్ స్థానిక హెూటల్ లో ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా అంబేద్కర్ యూనివర్సిటీ శ్రీకాకుళం మాజీ వీసీ ఆచార్య హనుమంతు లజపతిరాయ్ ముఖ్యఅతిథిగా హాజరై విడుదల చేసి తొలి కాపీ పుస్తకాన్ని అంతర్మధనంరచయిత డి.వి. సూర్య రావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 90 ఏళ్లలో కూడా శ్రమించి ఆయన జన్మించిన పుంగనూరు చరిత్రను పుస్తక రూపంలో రాసి విస్తృతపరచడం ఆదర్శనీయమన్నారు.శ్రీ శ్రీ నడయాడిన విశాఖలో రామచంద్రారెడ్డి తో ఉన్న తత్ససంబంధం మేరకు ఇక్కడ విడుదలను చేయడం జరిగిందని చెప్పారు. చరిత్ర అనేది అన్ని ప్రాంతాలకు అవసరమని, ఒక ప్రాంత చరిత్ర మరొక ప్రాంతానికి తెలియడం వల్ల చర్చ జరుగుతాదన్నారు. దానివల్ల ప్రజల అవగాహనతో పాటు టూరిజం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. పుంగనూరు చరిత్ర విశాఖలో చర్చిస్తున్నామని, అలాగే ఉత్తరాంధ్రలో ఎన్నో చారిత్రక కట్టడాలు, కవులు, రచయితలు ఉన్నారని, ఇరువురి ప్రాంతాల సత్సంబంధం ఉందన్నారు. రామచంద్రారెడ్డి రాసిన పుస్తకంలో అనేక సంక్లిష్టమైన చరిత్ర ఉందన్నారు. 6000 సంవత్సరాల మానవ చరిత్రలో ఎన్నో అంశాలు చరిత్ర దాగి ఉందన్నారు. సముద్రంలో నీటి బుడగ లాంటి జీవితంలో మన చరిత్ర కొంతైనా తెలుసుకోవాల్సి ఉందన్నారు. రామచంద్ర రెడ్డి కుమారుడు చైతన్య రెడ్డి దంపతులు డాక్టర్ లక్ష్మి సంగీత మాట్లాడుతూ విశాఖ వాసులు కొత్త విషయాలపై తెలుసుకోవడం ఆసక్తి ఎక్కువన్నారు. కవులకు పెద్ద పీట వేసిన విశాఖలో ఎంతో అనుబంధం ఉందన్నారు. పుంగనూర్ లో చరిత్ర కలిగిన ఆలయాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ పుస్తకంలో పుంగనూరి చారిత్రక కట్టడాలు తోపాటు, చరిత్రగాంచిన ఆలయాల విశేషాలు పొందుపరిచారు అన్నారు. ఈ సమావేశంలోడాక్టర్ చైతన్య రెడ్డి, ఐటీ మార్కెటింగ్ హెడ్ సురేష్ బాబు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు

## - జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ.



అనకాపల్లి రూరల్, డిసెంబర్ 24, మేజర్ న్యూస్: ప్రపంచానికి శాంతిని ప్రబోధించిన ఏసుక్రీస్తు మార్గం ఆచరణీయమైనదనీ, ప్రజలందరూ శాంతి, సామరస్యాలతో సుఖంగా జీవించాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. క్రిస్టమస్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో ఘనంగా నిర్వహించుకోవాలని, క్రిస్టమస్ పర్వదిన సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా తగినంత మంది పోలీసు అధికారులు, సిబ్బందితో అన్ని ప్రార్ధనా మందిరంల వద్ద, ముఖ్యమైన ప్రదేశాలలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, క్రిస్టమస్ పండుగ పర్వదినాన్ని ప్రశాంత వాతావరణములో, స్వేచ్చగా జరుపుకోవాలని తెలిపారు.

# స్టీల్ ప్లాంట్ శివ శివాని పాఠశాలలో క్రీడా వార్షికోత్సవ వేడుకలు




పరవాడ, డిసెంబర్ 24 ,మేజర్ న్యూస్ పిల్లల శారీరక, మానసిక వికాసంలో క్రీడలు ప్రధాన పాత్ర పోషిస్తాయని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ కనబరచాలని (స్టీల్ ప్లాంట్)ఉక్కునగరం సెక్టార్ 9 లో ఉన్న విద్యా సంస్థ శివ శివాని సి .బి .ఎస్ .ఈ పాఠశాలలో 24 ఆదివారం పాఠశాల ప్రాంగణంలో క్రీడా వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉషా సంపతి, జనరల్ సెక్రెటరీ సుధీర్ కుమార్ సంపతి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సాక్షి సంపతి, ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాసరావు గారు పాల్గొన్నారు. టార్చ్ రన్ తో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో శివ స్తుతి, ఎన్ సి సి విద్యార్థుల బృందం నిర్వహించిన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిట్టి చిట్టి చిన్నారుల నృత్యాలు, చిన్నారి పిల్లలు పువ్వులుగా చేసిన సన్ ఫ్లవర్ డాన్స్ అందరినీ అలరించాయి. విద్యార్థుల ఆత్మరక్షణకు. ఆత్మస్థైర్యానికి దోహదపడే కేరళ సాంప్రదాయ యుద్ధ క్రీడ అయినా కలరి పట్టు లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సాక్షి సంపతి విద్యార్థులకు స్వయంగా శిక్షణ ఇచ్చి ఆ కళను ప్రదర్శించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు వార్షిక పాఠశాల నివేదికను తెలియజేయడంతో పాటు జిల్లా ,రాష్ట్ర స్థాయిలలో క్రీడల్లో రాణించి ,గెలుపొందిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు , పలువురు ఆహ్వానితులు పాల్గొన్నారు.

# అయోధ్య రామాలయ అక్షింతలను తీసుకెళ్లిన కృష్ణాపురం ఎస్.సి.కాలనీ వాసులు



**పద్మనాభం,డిసెంబర్ 24,మేజర్ న్యూస్:** పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంత పద్మనాభస్వామి ఆలయం నుండి అయోధ్య రామాలయ అక్షింతలను కృష్ణాపురం గ్రామ ఎస్.సి.కాలనీ వాసులు మంగళ వాయిద్యాలతో తీసుకెళ్లారు. అయితే అనంతుని ఆలయంలో ఉన్న అయోధ్య అక్షింతలను అర్చకులు, ఆర్.ఎస్.ఎస్.కార్యకర్తలు తొమ్మిది గ్రామాల పెద్దలకు అప్పగించారు. వీటిని జనవరి ఒకటవ తేదీన రామభక్తులు ప్రతి ఇంటికి అందజేయనున్నారు. అయితే ప్రతి గ్రామం నుండి గ్రామ పెద్దలు, యువకులు వాహనాలపై వచ్చి ఈ అక్షింతలను తీసుకెళ్లారు. కృష్ణాపురం గ్రామ ఎస్.సి.కాలనీ వాసులు మాత్రం మంగళ వాయిద్యాలతో నడుచుకుంటూ రామనామ స్మరణ, భజనతో ఈ అక్షింతలను తీసుకెళ్లడం అందరనీ ఆకట్టుకుంది. రెడ్డపల్లి గ్రామ రామాలయం నుండి తొమ్మిది గ్రామాలకు ఈ అక్షింతలను గ్రామ పెద్దలు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లంటి చిన్నారావు,నాయకులు పద్మనాభం, ఎర్రినాయుడు, ఈశ్వరరావు, దేముడు, పైడిరాజు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏఎంఏఏలో ఘనంగా పూర్వ విద్యార్థుల రజతోత్సవ వేడుకలు.



**అనకాపల్లి రూరల్, డిసెంబర్ 24, మేజర్ న్యూస్:** అనకాపల్లి ఏఎంఏఏ హై స్కూల్లో 1997-98 బ్యాచ్ రజతోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రపంచం నలమూలలా వివిధ వృత్తులలో స్థిరపడినప్పటికి కలుసుకోవాలనే సదుద్దేశంతో సింగపూర్, లండన్, కెనడా, లాంటి దేశాల నుంచే కాకుండా ఢిల్లీ, బెంగుళూరు, హైదరాబాద్, చెన్నై, జంషెడ్పూర్ లాంటి దూర ప్రాంతాల నుండి కూడా ఈ అపూర్వ కలయిక కోసం సుమారు 100 విద్యార్థులు హాజరై కలుసుకున్నారు. వీరికి చదువు నేర్పిన గురువులందరిని ఎక్కడెక్కడ ఉన్నా కూడా వారిని అహ్వానించి, ఘనంగా సత్కరించారు. పాత జ్ఞాపకాలు గుర్తుండేలా అప్పటి స్కూల్ యూనిఫాంలు ధరించి, ఆహ్లాదకరంగా స్కూల్లో తిరుగుతు సందడి చేశారు. క్లాస్ రూమ్లలో కూర్చొని వారి ముద్దుర జ్ఞాపకాలు తలుచుకోనడం, తిరిగి 25 సంవత్సరాల క్రితం స్టూడెంట్స్ లా మారి సరదాగా సాయంత్రం వరకు స్కూల్ ప్రాంగణంలోనే విహరిస్తూ ఆనందించారు.

# అఖిలపక్ష కార్మిక ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



**విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:** అంగన్వాడీలు గత 13 రోజుల నుంచి చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఈరోజు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద అఖిలపక్ష కార్మిక, ఉద్యోగ, విద్యార్థి, యువజన, మహిళా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్టియు, టిఎన్టియుసి, ఏపీ ఎఫ్ టి యు సంఘాల నాయకులు .కుమార్, అచ్చుతరావు,వెంకటేశ్వర్లు,దేవా,మరియు స్టీల్ ప్లాంట్ పర్మినెంట్, కాంట్రాక్టు కార్మిక సంఘాలనాయకులురామస్వామి, రామకృష్ణ,శ్రీనివాస్,నమ్మి రమణ, బిఎస్ఎన్ఎల్ నాయకులు సాగర్, పోర్టుయూనియన్ నాయకులు మసెన్,ఈశ్వరరావు,బల్ నాయకులు ప్రకాష్,ఐద్వా, మహిళా సమాఖ్య, వీర మహిళా నాయకులు అనురాధ,విమల,లక్ష్మి, ఉషా కిరణ్ ,విద్యార్థి,యువజన నాయకులు నాగరాజు,రాజు, కెవిపిస్ నాయకులు . రాజు,ట్రాన్స్ పోర్ట్ నాయకులు జి.అప్పలరాజు,కాసుబాబు,%ఎంఎ% నాయకులు మంగశ్రీ,భవాని, అంగన్వాడీ నాయకులు %ఎ%.తులసి,శ్యామల, స్టీల్ ప్లాంట్ పోరాట జెయేసి ఛైర్మెన్ .జగ్గు నాయుడు,పడాలరమన,న్యాయవాదులు వెంకటేశ్వరరావు,గిరిధర్, తదిరులు మాట్లాడుతూ అంగన్వాడీ డిమాండ్స్ చాలా న్యాయమైనవని వీటిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారుచేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. అంగన్వాడీలు చేస్తున్న పోరాటంలో ఈ రాష్ట్రంలోని కార్మిక వర్గం అంతా పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. ప్రభుత్వం మెడలు వంచి డిమాండ్స్ సాధించుకుంటారు. వీటి పరిష్కారం కొరకు తామంతా ప్రత్యక్షంగా మీతో పాటు పోరాటం లో పాల్గొంటామని తెలిపారు.జగన్ సమస్యలు పరిష్కరించక పోతే ఈ ప్రభుత్వాన్ని ఇంటికి సాగణంపుతామని హెచ్చరించారు. ఈనెల 27వ తేదీ వుదయం 10గం.లకు రైల్వే %ణ=వీ శీటటఅఎవ% నుండీ భారీ ప్రదర్శన జరుగుతుందని ఈ ప్రదర్శనలో అంగన్వాడీ లు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# రైవాడపై జరుగుతున్న అన్యాయాన్ని అరికడదాం


దేవరాపల్లి, డిసెంబర్ 24 (మేజర్ న్యూస్) : మండలంలోని చింతలపూడి పంచాయితీ శివారు బలిపురం సమీపంలో అదాని కంపెనీ నిర్మిస్తున్న హైడ్రో పవర్ ప్లాంట్ పనులు వెంటనే నిలుపుదల చేయాలని మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి.వి.జి.కుమార్ అన్నారు. ఆదివారం సాయంత్రం బలిపురం సమీపంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. రైవాడ రైతులకు, రైవాడ జలాశయానికి ఇంత అన్యాయం జరుగుతున్న స్థానిక మంత్రికి తెలిసి కనీసం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఈ పవర్ ప్లాంట్ నిర్మాణం వలన గిరిజన రైతులకు ఆయకట్టు రైతులకు కష్టాలు తప్పమన్నారు. ఇక్కడ ప్రజలకు ఇంత అన్యాయం జరుగుతుందని ఇదే మంత్రి క్యాబినెట్లో ఆమోదించినప్పుడు, తెలిసిన ఇప్పటివరకు నోరు మెదపకపోవడం ఎంత దుర్మార్గమైన పనిని ఆయన మండిపడ్డారు. ఈ పనులు నిలుపుదల చేయకుంటే ప్రజా ఉద్యమం తప్పదని పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వైసిపి పార్టీ గెలిచిన నెల రోజుల్లోనే ఈ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే రైవాడ నీరు రైతులు కంకితమని చెప్పి, నాలుగున్నర ఏళ్ళు గడిచిన నేటికీ రైవాడ జలాశయం నీరు రైతులు అంకితం చేయకపోవడం ఈ ప్రభుత్వ పరిపాలనకు నిదర్శనమని ఆయన అన్నారు. ఈ విషయాలన్నీ రైతులు గమనిస్తున్నారని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈ వైసీపీ పార్టీకి ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కర్రి సింహాద్రి నాయుడు, బండారు రామారావు, దోగ్గ దేముడు నాయుడు, చల్లా నానాజీ, జూరెడ్డి రాము, గొర్లి దేముళ్ళు, ముక్కు ఈశ్వరరావు, తేడా చిన్నా, తదితర పార్టీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భావితరాలకు ఉపయోగ పడే కార్యాచరణ చేపడదాం




**విశాఖపట్నం, డిసెంబర్ 24, మేజర్‌న్యూస్:**పూర్వ విద్యార్థుల మీట్ లో టీడీపీ నేత ఆడారి కిషోర్ కుమార్ మారుతున్న సమాజంలో భావితరాలకు ఉపయోగ పడే ప్రాజెక్ట్ లకు కార్యాచరణ చేపట్టాలి అని తెలుగుదేశం పార్టీ నాయకులూ ఆడారి కిషోర్ కుమార్ పిలుపు నిచ్చారు. ఆదివారం అనకాపల్లి లోని ఏ ఎం ఏ ఆదినారాయణ హై స్కూల్ 1997- 98 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత 25 ఏళ్ళల్లో ఎన్నో మార్పులు జరిగాయని, ఇప్పుడికే వేర్వేరు రంగాల్లో స్థిర పడిన పూర్వ విద్యార్థులు భవిష్యత్ తరానికి మార్గ నిర్దేశం చేయాలన్నారు. త్వరలోనే అనకాపల్లి పట్టణంలో సాంకేతిక పరంగా వృత్తి నైపుణ్యత కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. టెన్త్ నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్ వరకూ పూర్తి చేసిన వారికి జాబ్ మేళా కూడా నిర్వహించ నున్నట్టు తెలిపారు.ఈ మేళా లో పాల్గొనీ ప్లేసెమెంట్ భర్తీ చేసుకునే ఆసక్తి ఉన్న పారిశ్రామిక వేత్తలు తమను సంప్రదించవచ్చని ఆడారి కిషోర్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో దివాకర్, రవి, భాస్కర్ పాల్గొన్నారు.

# 13వ రోజు అంగన్వాడీల ఆందోళన



పరవాడ, డిసెంబర్ 24 ,మేజర్ న్యూస్:అంగన్వాడి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని 13వ రోజు అంగన్వాడీలుపరవాడ మండలం గొర్లివానిపాలెం పంచాయితీ బసవతారక కాలనీ లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని లేని పక్షంలో అంగన్వాడీ సమస్యలు పరిష్కార అయ్యేంతవరకు సమ్మె ఐక్యంగా నిర్వహిస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు సిహెచ్ దేవి, కె.లక్ష్మి, జి భవాని, బి. జానకి స్వారీ, లబ్ధిదారులు బి శాంతిలక్ష్మి, డి మంగ, కే స్వాతి, జి శిరీష, కే లక్ష్మి, ఎంఏ దేవి, కే ఉమా, పి పావని, తదితరులు పాల్గొన్నారు